



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 268 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 4 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 268 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 4 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

## నడిరోడ్డుపై కొట్టే అధికారం మీకు ఎవరిచ్చారు?

## రాష్ట్రంలో యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

## ప్రభుత్వ తీరుపై వైయస్ జగన్ ఫైర్

- తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు
- తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి చేశారన్న జగన్
- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి చిత్రహింసలు పెట్టారని ఆరోపణ
- గాయాలున్నా... లేవని డాక్టర్లతో సర్టిఫికెట్ ఇప్పించారని ఆగ్రహం
- ఘటన తర్వాత రౌడీషీట్లు తెరిచి, తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ ఫైర్
- పోలీసులే చిత్రీకరించిన వీడియో నెల తర్వాత బయటకు వచ్చిందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:తెనాలిలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముగ్గురు యువకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. తెనాలిలో యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. ఈ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణల ను మీడియా ముందుంచారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారంటూ ధ్వజమెత్తారు.

**జగన్ ఏం చెప్పారంటే...!**

వైఎస్ జగన్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనాలికి చెందిన రాకేష్ (జొమాటో ఉద్యోగి, హైదరాబాద్‌లో పనిచేస్తాడు), మంగళగిరికి చెందిన షేక్‌బోల్ జాన్ విక్టర్ (జూనియర్ అడ్వకేట్), కరీముల్లా (మెకానిక్) అనే ముగ్గురు యువకులు ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు. ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు. అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి

వివరాలు 2లో..

## ప్రజలు తుక్కు తుక్కుగా ఓడించి మూల కూర్చోబెట్టినా వైసీపీ సైకోల తీరు మారడంలేదు

- కర్నూలు జిల్లా కోసిగిలో టీడీపీ నేత కుమారుడి వివాహ వేడుకలో ఉద్రిక్తత
- టీడీపీ పాటలు ప్లే చేశారని పెళ్లి బృందంపై దాడి
- ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- ప్రజలు తిరస్కరించినా వైసీపీ శ్రేణుల తీరు మారలేదని విమర్శ
- అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగిలో తెలుగుదేశం పార్టీ నాయకుడి కుమారుడి వివాహ వేడుకలో చోటుచేసుకున్న ఉద్రిక్తతపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లి వేడుకలో టీడీపీ పాటలు పెట్టారన్న నెపంతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు పెళ్లి బృందంపై కర్రలు, ఇటుక రాళ్లతో దాడికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఈ ఘటన గురించి మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించి ఓ మూలన కూర్చోబెట్టినా కూడా వైసీపీకి చెందిన కొందరు సైకోలు తమ పాత బుద్ధిని మార్చుకోవడం లేదు" అని విమర్శించారు. కోసిగిలో టీడీపీ నాయకుడు తాయన్న కుమారుడి వివాహం సందర్భంగా మైకులో పాటలు పెట్టుకున్నందుకు వైసీపీకి చెందిన కొందరు యువకులు దాడికి దిగడం అమానుషమని ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించాలనే ఆకాంక్షతోనే కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని లోకేశ్ గుర్తుచేశారు. ఇటువంటి అరాచక శక్తులపై ప్రజా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, ఉక్కుపాదం మోపుతుందని హెచ్చరించారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలనైనా సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.

వివరాలు 2లో..

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

- గంజాయి బ్యాచ్ ను కలవడమేంటని జగన్ కు రఘురామ ప్రశ్న
- పోలీసులపై హత్యాయత్నం చేసినవారికి జగన్ అండదండలా? అని మండిపాటు
- నన్ను కస్టడీలో కొట్టించింది జగనే అంటూ తీవ్ర వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ తీరుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను జగన్ పరామ ర్శించడం దిగజారుడు ఓట్ల రాజకీ యాలకు నిదర్శనమని ఆయన

వివరాలు 2లో..

## జగన్ 2.0 వెర్షన్ మొదలైంది




- మాజీ సీఎం జగన్‌పై టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో విమర్శలు
- తెనాలిలో పోలీసులపై దాడి చేసిన వారిని జగన్ పరామర్శించడంపై ఆగ్రహం
- జగన్ 2.0 వెర్షన్ అంటూ, అరాచకవాదులకు మద్దతిస్తున్నారని ఆరోపణ
- గత ఐదేళ్ల పాలనలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని ధ్వజం
- శాంతిభద్రతల పరిరక్షణకే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## అది రాయి దాడి కాదు... ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని జగన్ నాశనం చేశారు



- శవాలపై రాజకీయాలు చేసే వ్యక్తి జగన్: ఏబీవీ
- రాయి దాడి కేసులో సతీశ్‌ను బలిపశువును చేశారని ఆరోపణ
- గజమాల దెబ్బను రాయి దాడిగా చిత్రీకరించి లబ్ధి పొందారన్న ఏబీవీ
- సతీశ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్
- కేసు మూసివేసి, బాధితుడికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:గత ఎన్నికల సమయంలో మాజీ సీఎం జగన్ పై విజయవాడలో జరిగింది రాయి దాడి కానే కాదని, అది కేవలం రాజకీయ లబ్ధి కోసం అల్లిన కట్టుకథ అని మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనను అడ్డం పెట్టుకుని, అమాయకుడైన వడ్డెర కులానికి చెందిన సతీశ్ అనే యువకుడి జీవితాన్ని, అతని కుటుంబాన్ని జగన్ నాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శవాలపై పేలాలు ఏరుకుంటూ, మనుషుల జీవితాలతో చెలగాటమాడే నైజం జగన్‌దని ఆయన తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. ఏబీ వెంకటేశ్వరరావు నేడు విజయవాడలో 'రాయి దాడి' కేసులో నిందితుడిగా చిత్రికరించబడి, 45 రోజుల పాటు

వివరాలు 2లో..

## కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- కన్నడ భాషపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సూచన
- మనోభావాలు దెబ్బతీయొద్దు, క్షమాపణ చెప్పాలని హితవు
- కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదలపై నీలినీడలు
- క్షమాపణ చెప్పకుంటే రిలీజ్ కష్టమే.. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ అల్టిమేటం

పెన్ పవర్ డెస్క్:ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు షాక్ ఇచ్చింది. "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై కోర్టు మండిపడింది. భావప్రకటనా స్వేచ్ఛను ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా దుర్వినియోగం



వివరాలు 2లో..

## చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

### బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్

- చైనాతో కలిసి పని చేస్తామన్న మహమ్మద్ యూనస్
- బంగ్లాదేశ్ లో భారీగా పెట్టుబడులు పెట్టాలని విన్నపం
- చైనా-బంగ్లా వాణిజ్యం, పెట్టుబడుల సదస్సులో యూనస్ కీలక వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:చైనా నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తే తమ దేశ ఆర్థిక వ్యవస్థలో గొప్ప మార్పు వస్తుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్

వివరాలు 2లో..



## దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- విజయవాడలో రేషన్ షాపులు తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల
- గత వైసీపీ ప్రభుత్వం అరాచకాలు చేసిందంటూ ఫైర్
- గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన దినం అని వెల్లడి
- ప్రజలందరూ పండుగ చేసుకోవాలని పిలుపు

పెన్ పవర్ డెస్క్:విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి నేడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై ధ్వజమెత్తారు. వైసీపీ ఐదేళ్లు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు (జూన్ 4) దీపావళి, సంక్రాంతి కలిపి పండగ చేసుకుందాం అని పిలుపునిచ్చారు.

వివరాలు 2లో..



## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు



- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపణ
- భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాహుల్ ప్రసంగం

పెన్ పవర్ డెస్క్:పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆయన విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే ప్రధాని మోదీకి డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మోదీజీ.. ఏం చేస్తున్నారు అని ట్రంప్ ఫోన్‌లో అడిగారు. 'నరేందర్.. సరెండర్' అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ లో ఆ తొందరెందుకు? అంతటి ఆరాటమెందుకు?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తొందరపడుతున్నారా? కూటమి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తున్నారా? అంటే అవుననే అనిపిస్తుంది. జగన్ ఎన్నికలు పూర్తయి ఏడాది గడవక ముందే ఉద్యమాలు, పోరాటాలు అంటూ దిగడం, ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నివ్వడం పట్ల కొంత పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇంత త్వరగా ఆందోళనలు చేపట్టి రోడ్డు మీదకు వెళితే జనం నుంచి రెస్పాన్స్ వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని అలెర్ట్ చేసినట్లే అవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇంత తొందరెందుకు? కనీసం రెండేళ్ల పాటు అయినా ప్రభుత్వానికి కనీసం కొంత వెసులుబాటు ఇచ్చి ఉంటే అది అడ్వాంటేజీగా వైసీపీకి మారేదని అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు.

**ఆరు నెలల నుంచే...**

జగన్ నేరుగా రోడ్డు మీదకు రాకపోయినప్పటికీ ఎన్నికల ఫలితాలు వచ్చిన ఆరు నెలలు మాత్రం మౌనంగా ఉన్నారు. తర్వాత అనేక పథకాలను అమలు చేయడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ తో పాటు రైతులకు పెట్టుబడి సాయం, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వంటి అనేక అంశాలపై ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ నేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలను అందించారు. అయితే దాని వల్ల ఉపయోగం ఏం కనిపించ లేదని వైసీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల నుంచి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్ని కార్యక్రమాలను నిర్వహించినా వెళ్లిపోవడం ఆగడం లేదు. అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు వైసీపీ కోల్పోవాల్సి వచ్చింది.

**రెండేళ్లవుతున్నా కేసీఆర్...**

పొరుగున ఉన్న తెలంగాణలో చూసుకుంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావడం లేదు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంకా పోరాటాలు, ఉద్యమాలంటూ హంగామా చేయడం లేదు. ప్రజలకు ఎవరేంటో తెలుసుకునే కొంత సమయం ఇవ్వాలని కేసీఆర్ తన సన్నిహితులతో అన్నారు. ఏప్రిల్ నెలలో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో మినహాయించి ఆయన పెద్దగా ప్రభుత్వం పై విమర్శలు చేయడం లేదు. ప్రజల్లో అధికార పార్టీ పట్ల వ్యతిరేకత బాగా పెరిగిన తర్వాత బయటకు రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. అప్పుడే పార్టీకి రాజకీయంగా లాభం చేకూరుతుందని కేసీఆర్ నమ్ముతున్నారు. అందుకే ఆయన ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు.

**ఏపీలో జగన్ మాత్రం...**

కానీ తెలంగాణలో కేసీఆర్ అనుసరించిన వ్యూహాన్ని మాత్రం ఆంధ్రపదేశ్ లో జగన్ అమలు చేయలేకపోతున్నారు. ఎన్నికలు త్వరగా వస్తాయని తొందరపడుతున్నట్లు కనిపిస్తుంది. ఇక ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, అందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టాలని జగన్ కార్యాచరణ సిద్ధం చేశారు. వెన్నుపోటు దినం సరే.... నీకు వెన్నుపోటు పొడిచి వెళ్లేవారి సంగతిని గురించి పట్టించుకోకుండా, అందుకు గల కారణాలు తెలిసినా మార్పులు చేయకుండా ఉంటే ఏ కార్యక్రమం చేపట్టి ఏం లాభమని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ తొందరపడుతూ నేతలను కూడా కంగారు పెడుతున్నట్లే కనిపిస్తుంది. రిజల్ట్ మాత్రం నిల్ అని చెప్పక తప్పదు.

## జగన్ 2.0 వెర్షన్ మొదలైంది

**పెన్ పవర్ డెస్క్:** మాజీ సీఎం జగన్ తీరుపై, ఆయన తెనాలి పర్యటనపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక శక్తులకు, దోపిడీ దొంగలకు, గంజాయి ముఠాలకు జగన్ మద్దతు ఇస్తున్నారనేలా ఆయన ప్రవర్తన ఉందని ఆరోపించారు. ఇది జగన్ 2.0 వెర్షన్ అని, ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. తెనాలిలో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్ పరామర్శించడాన్ని ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రంగా తప్పుపట్టారు. "పోలీసులు తప్పు చేసి ఉంటే విచారణ కోరవచ్చు, అంతేకానీ నేర చరిత్ర ఉన్నవారిని, పోలీసులపై దాడి చేసిన వారిని మహాత్మా గాంధీ వారసుల్లా చిత్రీకరిస్తూ జగన్ సర్టిఫికెట్ ఇవ్వడం దారుణం" అని అన్నారు. "మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరిస్తున్నారు కాబట్టే, జగన్ మా ప్రభుత్వం కల్పించిన పోలీసుల రక్షణతోనే పర్యటనలు చేస్తున్నారు. కానీ, మళ్లీ అదే పోలీసులను ఆయన తిట్టడం విడ్డూరంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. బీసీ వర్గానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్‌పై, దళిత మహిళ అయిన ఆయన భార్యపై దాడి చేసిన వారిని పరామర్శించినందుకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదీన వచ్చిన ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెలుగులు తెచ్చిన రోజని, నరకాసుర పాలన పోయి చల్లని చంద్రన్న పాలన వచ్చిన రోజని ధూళిపాళ్ల అభివర్ణించారు. "ఐదేళ్ల పాటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన జగన్‌కు, ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పారు. 164 సీట్లతో కూటమిని గెలిపించారు. కానీ జగన్ అధికారం కోల్పోయాననే అసహనంతో, ప్రజలు ఇచ్చిన తీర్పును వెన్నుపోటు దినంగా అభివర్ణించడం దారుణం. ఓటమిని స్వీకరించలేని స్థితిలో ఆయన ఉన్నారు. ప్రజలందరినీ వెన్నుపోటుదారులు అనడం ఆయన అహంకారానికి నిదర్శనం" అని మండిపడ్డారు.

గత ఐదేళ్ల జగన్ పాలనలో 'క్రిమినలైజేషన్ ఆఫ్ పోలీస్' జరిగిందని ధూళిపాళ్ల ఆరోపించారు. "వారి పాలనను వ్యతిరేకించిన వారిపై సీఐడీ కేసులు, టీడీపీ కోసం పనిచేసే వారిపై ఏసీబీ కేసులు పెట్టారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు బనాయించారు. కొల్లు రవీంద్ర లాంటి వారిని సంబంధం లేని కేసుల్లో ఇరికించారు. పేదల బియ్యాన్ని దొంగతనం చేసిన వారు దొరలయ్యారు. పీఎస్ఆర్ ఆంజనేయులు, ధనుంజయ రెడ్డి వంటి అధికారులు నేరాల్లో భాగస్వాములై జైళ్లకు వెళ్లారు. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారులను ప్రజల కోసం, రాష్ట్రం కోసం పనిచేయమని చెబుతోంది" అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ధూళిపాళ్ల నరేంద్ర స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశాం. చట్టాన్ని అతిక్రమించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు" అని హెచ్చరించారు. జగన్ ఇప్పటికైనా తన నడవడిక మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు ఆ 11 సీట్లు కూడా లేకుండా చేస్తారని అన్నారు. "పోలీసులు తప్పు చేశారో లేదో న్యాయస్థానాలు నిర్ణయిస్తాయి, జగన్ కాదు" అని నరేంద్ర వ్యాఖ్యానించారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ధర్మం కాదు కదా?

- మొదటి పేజీ తరువాయి

జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు. ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్లు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

**వైద్య పరీక్షలు, కోర్టులో హాజరుపరిచిన తీరుపై ఆగ్రహం**

ఇంత దారుణంగా కొట్టి, తీవ్ర గాయాలపాలైన యువకులను ఏప్రిల్ 28న కోర్టులో హాజరుపరిచే ముందు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారని, అక్కడ ఎలాంటి గాయాలు లేవని డాక్టర్ చేత సర్టిఫికెట్ ఇప్పించుకున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు" అని బాధితులు చెప్పినట్లు ఆయన తెలిపారు. "మనం ఏ సమాజంలో ఉన్నాం?" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ సంధించిన ప్రశ్నలు**

ఈ సందర్భంగా జగన్ పోలీసుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు:

ఏప్రిల్ 24న తమపై హత్యాప్రయత్నం జరిగిందని కానిస్టేబుల్ చెబుతుంటే, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? పోలీస్ స్టేషన్ కిలోమీటర్ దూరంలోనే ఉంది కదా?

సివిల్ డ్రెస్సులో ఉన్న కానిస్టేబుల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు వచ్చాడు? ఈ ముగ్గురు యువకులతో ఎందుకు గొడవపడ్డాడు? ఏప్రిల్ 25న ఉదయం అదుపులోకి తీసుకున్న యువకులను 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరుపరచలేదు? ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? ఈ కేసు టూ టౌన్ పోలీసులు చూస్తుంటే, మరో పోలీస్ స్టేషన్ సీఐకి ఈ కేసుతో ఏం సంబంధం? అతను కూడా ఎందుకు కొట్టాడు?

కోర్టుకు తీసుకెళ్లే ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని యువకులు చెప్పినా, డాక్టర్లు ఎందుకు నమోదు చేయలేదు? మెడికో లీగల్ కేసు అవుతుందని భయపడ్డారా లేక ప్రలోభాలకు లొంగిపోయారా?

**వీడియో లీక్, రౌడీ షీట్ల వ్యవహారం**

ఏప్రిల్ 26న నడిరోడ్డుపై యువకులను కొడుతున్న దృశ్యాలను పోలీసులే వీడియో తీశారని, నెల రోజుల తర్వాత ఆ వీడియో బయటకు వచ్చిందని జగన్ తెలిపారు. పోలీసుల్లోనే కొందరు మంచివారు ఈ అన్యాయాన్ని జీర్ణించుకోలేక వీడియోను విడుదల చేసి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ ఘటన జరిగిన తర్వాత, విషయం పెద్దది అవుతుందని తెలిసి, బాధితులైన రాకేష్, విక్టర్, కరీముల్లాలపై రౌడీ షీట్లు తెరిచారని జగన్ ఆరోపించారు. "ఒక జూనియర్ అడ్వకేట్, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థి, మెకానిక్‌గా పనిచేస్తున్న యువకుడిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఘటన జరిగిన తర్వాత రౌడీ షీట్లు ఎలా తెరుస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. వారిపై గతంలో ఏవైనా కేసులుంటే ఉండొచ్చని, కానీ వాటికి ఈ ఘటనకు ఏం సంబంధమని నిలదీశారు. కరీముల్లా అనే 21 ఏళ్ల యువకుడిపై ఎలాంటి పాత కేసులు లేవని ఆయన స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాల్లో చదువుకున్న వాళ్లు ఉన్నారని... రాకేష్ చెల్లెలు ఇంజనీర్ అని, రాకేష్ కూడా పాలిటెక్నిక్ మెకానికల్ చదివాడని జగన్ గుర్తుచేశారు. ఇలాంటి వారి పరువు తీస్తూ, నడిరోడ్డు మీద కొట్టి, పబ్లిక్ షేమింగ్ చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు. పోలీసులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, బాధితులపై సంఘ విద్రోహ శక్తులు, నేరస్తులు, గంజాయి బ్యాచ్, రౌడీలుగా ముద్ర వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళగిరికి చెందిన వారిని తెనాలికి తీసుకొచ్చి కొట్టడం వెనుక ఆంతర్యమేమిటని, ఇది పోలీసులు చెబుతున్నవన్నీ అవాస్తవాలని చెప్పడానికి నిదర్శనం కాదా అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## చైనా పెట్టుబడులే మా ఆర్థిక వ్యవస్థకు కీలకం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. చైనా–బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అంశంగా జరిగిన ఓ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చైనా వాణిజ్యశాఖ మంత్రి వాంగ్ వెంటావో ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూనస్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా తయారీ రంగంలో చైనా కంపెనీలు మంచి పేరు సంపాదించాయని కొనియాడారు. చైనాతో కలిసి పనిచేయడానికి బంగ్లాదేశ్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ దేశంలో చైనా భారీగా పెట్టుబడులు పెడితే, దేశ ఆర్థిక ముఖచిత్రమే మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టించి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని యూనస్ తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, చట్టాలను సరళీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక బంధం బలపడుతున్న తరుణంలో ఈ సదస్సు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో భారీగా పెట్టుబడులు పెట్టాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం మహమ్మద్ యూనస్ ఇటీవల చైనా వెళ్లిన విషయం తెలిసిందే. అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు, అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా ఆయన సమావేశమయ్యారు. బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కల్పించేందుకు చైనా నుంచి పెట్టుబడులను మరింతగా పెంచాలని ఆ భేటీలో యూనస్ విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టు (టీఆర్‌సీఎంఆర్‌పీ)లో పాలుపంచుకోవడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతిస్తున్నట్లు తెలిపారు. చైనా ఇస్తున్న రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాలని, ఆ దేశ నిధులతో నడుస్తున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజును రద్దు చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం

## దీపావళి, సంక్రాంతి కలిపి చేసుకుందాం

- మొదటి పేజీ తరువాయి

"గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన సందర్భాన్ని దీపావళిగా జరుపుకోవాలి. ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతిలా ఆనందంగా జరుపుకోవాలి" అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుక జరిపారు. తన పర్యటనలో, తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు.. అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు. జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్టు తెలిపారు.

అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లో ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.

రేషన్ షాప్‌లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.ഠ

## కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు వార్నింగ్

- మొదటి పేజీ తరువాయి

చేయవద్దని హెచ్చరించింది. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, అవసరమైతే క్షమాపణ చెప్పాలని కమల్ హాసన్ కు కోర్టు తేల్చి చెప్పింది. "మీరు సామాన్యులు కారు. మీకు వాక్ స్వాతంత్ర్యం ఉంది, కానీ ఇతరుల మనోభావాలను గాయపరిచే హక్కు లేదు. ప్రజల మనోభావాలను దెబ్బతీసేంతగా ప్రాథమిక హక్కును వినియోగించుకోలేరు. ఇప్పుడు మేం ఈ విషయాన్ని మీకే వదిలేస్తున్నాం.. మీ వ్యాఖ్యలతో ఎవరైనా బాధపడి ఉంటే క్షమాపణ చెప్పండి" అని కోర్టు పేర్కొంది. కమల్ హాసన్ కొత్త సినిమా 'థగ్ లైఫ్' గురువారం విడుదల కానున్న నేపథ్యంలో, "కర్ణాటక నుంచి కోట్ల రూపాయల ఆదాయం రావచ్చు... కానీ కన్నడ ప్రజలు వద్దనుకుంటే ఆ ఆదాయాన్ని వదులుకోవాల్సి ఉంటుంది" అని కోర్టు వ్యాఖ్యానించింది. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే మద్దతుతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. అయితే, తన తాజా చిత్రం 'థగ్ లైఫ్' ఆడియో రిలీజ్ ఫంక్షన్ లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "నా జీవితం, నా బంధుత్వం తమిళం. మీ భాష (కన్నడ) తమిళం నుంచే పుట్టింది, కాబట్టి మీరు కూడా అందులో భాగమే" అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కమల్ హాసన్ క్షమాపణ చెప్పాలని,

లేదంటే కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమా విడుదలను అడ్డుకుంటామని కన్నడ సంఘాలు హెచ్చరించాయి. కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ కూడా ఇదే ప్రకటన చేయడంతో కమల్ హాసన్ కోర్టుకెక్కారు. కాగా, కమల్ హాసన్ సినిమా 'థగ్ లైఫ్' విడుదలను కర్ణాటకలో అడ్డుకోవద్దని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఇప్పటికే కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) సోమవారం ఈ సినిమా ప్రదర్శనను రాష్ట్రంలో నిషేధించింది. కమల్ క్షమాపణ చెప్పే వరకు సినిమా విడుదలకు అనుమతించేది లేదని కేఎఫ్‌సీసీ అధ్యక్షుడు ఎం.ఎం. నరసింహులు స్పష్టం చేశారు. అయితే, తాను తప్పు చేయలేదని, కాబట్టి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని కమల్ హాసన్ గత శుక్రవారం తేల్చిచెప్పారు. ఈ వివాదంపై కర్ణాటక బీజేపీ చీఫ్ యడ్యూరప్ప కూడా కమల్ హాసన్‌పై మండిపడ్డారు.

## జగన్ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు

- మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలు ఉండవనేది జగన్ లాంటి వారిని చూసే పుట్టింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి ఆయన రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నారు" అని రఘురామ వ్యాఖ్యానించారు. పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితులకు జగన్ అండదండలు అందించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా జగన్ ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని నిలదీశారు.

గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు, జగనే తనను కస్టడీలో కొట్టించారని రఘురామ సంచలన ఆరోపణ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్‌ను చూసి జాలిపడటం తప్ప ఏమీ చేయలేమని ఆయన అన్నారు. "నేరగాళ్లను వెనకేసుకొచ్చే నాయకుడు దొరకడం వైసీపీ నేతల అదృష్టం" అంటూ రఘురామ ఎద్దేవా చేశారు. జగన్ వైఖరి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఆయన చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

## అది రాయి దాడి కాదు... ఒక వడ్డెర కులస్తుడి జీవితాన్ని జగన్ నాశనం చేశారు

- మొదటి పేజీ తరువాయి

అక్రమంగా జైలు జీవితం గడిపిన సతీశ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఏబీవీ మాట్లాడుతూ, "గజమాల వేసినప్పుడు తగిలిన చిన్న గాయాన్ని ఉద్దేశపూర్వకంగా రాయి దాడిగా చిత్రీకరించి, సానుభూతి పొంది, రాజకీయంగా లబ్ధి పొందాలని చూశారు. దీనికోసం ఏ పాపం తెలియని ఒక నిరుపేద వడ్డెర యువకుడిని, అతని కుటుంబాన్ని బలిపశువును చేశారు. ఇది రాయి దాడి కాదు, ఒక వడ్డెర బిడ్డ జీవితాన్ని జగన్ నాశనం చేసిన ఉదంతం" అని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం మారినా, ఆ దుర్మార్గపు కేసును ఇప్పటికీ కొట్టివేయకుండా తిప్పుతూనే ఉన్నారు. ఈ రోజు వరకు కూడా కేసులో ఎలాంటి పురోగతి లేదు. ఆ కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మభ్యపెట్టారు. సతీశ్‌పై ప్రయోగించిన థర్డ్ డిగ్రీ చిత్రహింసల గురించి వింటే గుండె తరుక్కుపోతుంది. ఆ యువకుడు ఇప్పటికీ తన చేత్తో అన్నం కూడా తినలేని దయనీయ స్థితిలో ఉన్నాడు. ఇంతటి ఘోరానికి పాల్పడిన పోలీసు అధికారులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీని ద్వారా సమాజానికి ఏ విధమైన సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? బాధితులు చేసిన తప్పేంటి? ఈ కేసుతో వారికి ఏ మాత్రం సంబంధం లేకపోయినా, ఎలాంటి సాక్ష్యం లేకపోయినా ఎందుకు ఇంతలా వేధించాలి?" అని ఏబీ వెంకటేశ్వరరావు తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఈ అమానుష ఘటనలో అమాయకులను బలిపశువులను చేసిన బాధ్యులైన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం, డీజీపీ, పోలీస్ కమిషనర్ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సతీశ్‌పై బనాయించిన అక్రమ కేసును వెంటనే మూసివేయాలని, బెయిల్ బాండ్స్‌ను రద్దు చేసి, వారు చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా, ప్రభుత్వం బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించి, వారి జీవితాలకు భరోసా కల్పించాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ ఘటన జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలకు నిదర్శనమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

## "నరేందర్... సరెండర్" అని ట్రంప్ అనగానే ప్రధాని మోదీ లొంగిపోయారు

- మొదటి పేజీ తరువాయి

ట్రంప్ ఆదేశాలను మోదీ తు.చ. తప్పకుండా పాటించారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో అగ్రరాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. "అమెరికా బెదిరింపులను కూడా లెక్కచేయకుండా ఇందిరా గాంధీ హయాంలో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడింది, ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి మహనీయులంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే" అని రాహుల్ గాంధీ అన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

## జగన్ పాలనలో

# ఐదేళ్లు ప్రజలకు నరకం

వెన్నుపోటు.. గొడ్డలివేటు పేటెంట్ జగన్ దే..

కుంభకోణాల నుంచి దృష్టి మళ్లించడానికి జగన్ డ్రామా

జగన్ కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచారు

తొలి ఏడాదిలోన 70% హామీలు అమలు చేశాం -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

జగన్ పాలనలో ఐదేళ్లు ప్రజలు నరకం చూశారనీ వెన్నుపోటు దినోత్సవం అంటూ కొత్త నాటకం ఆడుతున్న మహా ఘనుడు జగన్, గొడ్డలిపోటుతో సొంత బాబాయిని హత్యచేసిన సంగతి అందరికి తెలుసునని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. వెన్నుపోటు రాజకీయాలలో జగన్ సిద్ధ హస్తుడని మండిపడ్డారు. గంజాయి ముఠాను పరామర్శించడానికి జగన్ తెనాలి రావడం సిగ్గుపడాల్సిన అంశమని,పరామర్శ పేరుతో జగన్ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. సంఘవిద్రోహ కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల వద్దకు వెళ్లి పరామర్శించడం దారుణమని ఏలూరి మండిపడ్డారు. "జగన్ అలాంటి శక్తులకు అండగా నిలుస్తూ, వారికి నైతిక మద్దతు ఇస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదకరం అని పేర్కొన్నారు. ప్రజలే వైసీపీకి తీర్పు ద్వారా గట్టి బుద్ధి చెప్పారని,అయినా కూడా జగన్ ఇంకా అహంకారంతో వెన్నుపోటు పాటలు పాడుతూ తిరుగుతున్నారన్నారు. వెన్నుపోటు.. గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దేనన్నారు. జగన్ ముఠా..కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతునారన్నారు.

ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేశామన్నారు. జగన్ సర్కార్ ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్ లో జగన్ తాతరాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడని బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యాజమాని అయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడని చెప్పారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు.ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని ,మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడని అన్నారు.మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడని, అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడని,బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడన్నారు.

**తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు :...**

మొదటి నెలలోనే రూ. 4వేలు పింఛన్ పెంచి అమలు చేశాం. నెలకు రూ.2720 కోట్లు.. ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు.దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చాం. ఈ పథకంకోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాం, ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశాం, మళ్లీ వర్షాలు వచ్చాయి. దెబ్బతిన్న రోడ్లను బాగుచేస్తాం. ఇదినిరంతరం ప్రక్రియ అని గత ప్రభుత్వం లా వదిలెయ్య లేదన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామన్నారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారారూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామని తెలిపారు. 203 అన్న క్యాంటీన్లు తెరిచాం.. 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. చెత్త పన్ను రద్దు చేశాం. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ...83 లక్షల టన్నుల చెత్త తీయలేదన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామని తెలిపారు.కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో30 వేల పనులకు శ్రీకారం చుట్టామన్నారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. 2025-26 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని, నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం, చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశాం,పవర్ లూమ్స్500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామని స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామని, అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. సంక్షేమం -అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. అసలైన నటుడు జగన్ రెడ్డి.. వెన్ను పోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టు కోవాల్సిన బాధ్యత ప్రజలదేనని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.




## మురుగుమ్మిలో ముమ్మరంగా

# తెల్లరాయి తరలింపు

నామమాత్రంగా మైనింగ్, అటవీశాఖ అధికారులు దాడులు.

కోట్ల రూపాయల ఖజా నా మాయం..! -తూతూమంత్రంగా అధికారుల దాడులు..?

జేసీబి లతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు-గుల్లవుతున్న కొండలు, రెవిన్యూ భూములు





**పీసీ మపల్లి, పెన్ పవర్ జూన్ 3**

మండలంలో మురుగుమ్మి పంచాయతీ పరిధిలోని కొండలు, ప్రభుత్వ భూముల్లో తెల్ల రాయి అక్రమాలకు గురైపోతున్నాయి. అధికారులు మాటున కోట్ల రూపాయలు ఖజానా నష్టపోతుంది. కొండలు గుల్లవుతున్నాయి. మైనింగ్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో తెల్లరాయి అక్రమాలకు గురైపోతుంది. ఈ తెల్లబంగారం (తెల్లరాయి)అక్రమార్కులకు బంగారు కాసులు వర్షం కురిపిస్తుంది. ప్రభుత్వ అటవీ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుగుతూ, గ్రామాల్లో కొంత బీడు భూములను అక్రమాలకు అడ్డుకట్ట గా ఉపయోగిస్తూ మిగతా భూముల్లో కూడా రాత్రి పగలు తేడా లేకుండా నల్లమందు సహాయంతో డ్రిల్లింగ్ మిషన్ లతో ఖనిజాన్ని మాయం చేస్తున్నారు. ఈ తెల్లబంగారం (తెల్లరాయి) మండలంలోని మురుగుమ్మి పంచాయతీ లో ఎక్కువగా దొరుకుతుంది. ఈ దోపిడీ పోరంబోకు భూముల్లో గత దశాబ్దాలుగా అక్రమాలు జరుగుతున్నా మైనింగ్ అధికారులు దాడులు నామమాత్రంగా ఉన్నాయి. ఈ వ్యాపారస్తులకు అడ్డు అదుపు లేకుండా పక్క గ్రామాలనుంచి కూలీలను తీసుకుని వచ్చి నల్లమందు పెట్టి భూమిలో నుంచి రాయిని బయటకు తీయించి దందాలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అటువైపు సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల్లోని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ తెల్లరాయి ఎక్కడ దొరుకుతుందో ముందుగా పక్క ప్లానింగ్ ప్రకారం అంచనా వేసి ఆ గ్రామాల్లోని కొంతమంది బ్రోకర్ల ద్వారా దీన్ని తరలిస్తుంటారు . అప్పుడప్పుడు గ్రామాల్లో మేకలు, గొర్రెలు కాపరులు సహకారంతో అక్కడ అధికారులు దాడులు చేసినట్లు పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన 1, 2 క్వారీలను అనుమతులను అదునుగా తీసుకుని మిగతా వారు లైసెన్స్ ఉన్న వారికీ కొంత డబ్బు ముట్ట చెప్పి దొంగ లైసెన్సు ద్వారా మాయం చేస్తున్నారు. ఇతర దేశాల్లో ఈ తెల్ల బంగారానికి (తెల్లరాయి) ఎక్కువగా గిరాకీ ఉంటుంది. ఈ బంగారానికి టన్ను 20 వేల నుండి 30 వేల పైగా ఉంటుందని చెబుతున్నారు. కనిగిరి ప్రాంతాల నుండి చెన్నై ఓడరేవు కు తరలిస్తుంటారు. అక్కడ నుండి షిప్ ల సహాయంతో జపాన్, రష్యా ఇండోనేషియా, మలేసియా వంటి ఇతర దేశాలకు రవాణా జరుగుతుందని చెబుతున్నారు. అయితే ఆయా దేశాల వారు ఎక్కువగా ఈ తెల్ల బంగారాన్ని ఏ1,ఏ2 మరియు బి1, బి2 ఇలా గ్రేడింగ్ చేస్తారు. తర్వాత అందులో ని క్వాలిటీని తీసుకుని ఆట వస్తువులకు, గడియారాలు, గ్లాసులు, కెమికల్స్, గాజువస్తువులకు ఉపయోగిస్తారు.

**తెల్లరాయి దొరికే ప్రదేశం**

ఈ రాయి ఎక్కువగా కొండ ప్రాంతాలతో పాటుగా రెవిన్యూ భూముల్లో కూడా దొరుకుతుంది., పీసీ పల్లి , మండలం లోని లక్ష్మక్క పల్లి , లింగన్న పాలెం , అడవిలో పల్లె , కోదండరామపురం, తదితర ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుందని సమాచారం. అక్కడ ఇప్పుడు సరుకు లేదని .. మురుగుమ్మి పంచాయతీ లో మాటువేసి వేసి తరలిస్తున్నారు . ఇక్కడ తీసిన ఈ తెల్ల బంగారాన్ని పిసిపల్లి నుండి, లింగన్న పాలెం, మాలకొండ, మొగిలిచర్ల, కొండాపురం కలిగిరి మీదుగా నెల్లూరు కృష్ణ పట్నం పోర్టుకు చేరుస్తారని సమాచారం.

**ముమ్మరంగా జేసీ బీతో తవ్వకాలు**

మండలంలో ప్రస్తుతం మురుగుమ్మి గ్రామంలో తెల్ల రాయి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ కి నేత ఓ బడాబాబు గూడూరు ప్రాంతానికి చెందిన కొందరిని తీసుకుని వచ్చి గుట్టు చప్పుడు కాకుండా అడవిలో తెల్లార్లు పనులు చేయిస్తున్నారు. రాయితీసిన వెనువెంటనే రాత్రులు గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నట్లు చెబుతున్నారు.

# 12 న బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ - బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

ఈ నెల జూన్ 12 వ తేదీ నఒంగోలు లోని ఏ-1కన్వెన్షన్ నందు జరుగునున్న జాతీయ స్థాయి బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్ 2025 కి సంబంధించిన బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియ మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ అధినేత డాక్టర్ షేక్ న్యామత్ మాట్లాడుతూ గత 21 సంవత్సరములు గా బ్రిలియంట్ సంస్థ జిల్లా లోని విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రతి సంవత్సరం ఉచితంగా మెగా ఫెయిర్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు ఎన్నో విధాలుగా లబ్ది పొందుతూ తమ ఉజ్వల భవిష్యత్ కి బాటలు వేసుకొంటున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ కాలేజీల్లో చేరబోయే విద్యార్థులకు వెబ్ కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించడం తో పాటు, స్పెషల్ కోర్సులు తో పాటు, కెరీర్ గైడేన్స్ కూడా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మెగా ఫెయిర్ లో జిల్లా కలెక్టర్, విశ్రాంత డి.జి.పి. కె.ఆర్.ఎం.కిశోర్ కుమార్, యూనివర్సిటీ ల వైస్ ఛాన్సలర్లు, ప్రముఖ యూనివర్సిటీ లు , ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ప్రిన్సిపల్స్, డైరెక్టర్స్, ప్రొఫెసర్స్ , ప్రముఖులు బ్యాంకర్స్ పాల్గొని, తమ అమూల్యమైన సందేశాలు అందించనున్నారని పేర్కొన్నారు. ప్రముఖ యూనివర్సిటీ లు, ఇంజినీరింగ్ , డిగ్రీ కళాశాలల వారు నేషనలైజడ్ బ్యాంక్స్ తమ స్టాల్స్ ని ఏర్పాటు చేసి, విద్యార్థుల సందేహములను నివృత్తి చేయనున్నారని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లు, ఎడ్యుకేషన్ లోన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఫెయిర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ జరుగుతుందని విచ్చేసిన విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు, ఈ సదవకాశం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ సంస్థ ఎం.డి. డాక్టర్ తోహేరా, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. లక్కీ డీప్ ద్వారా లాప్

## పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ను కలసిన మద్దుల శ్రీనివాస్



**పొదిలి, పెన్ పవర్, జూన్ 3**

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణిని మంగళవారం నాడు వీరిశెట్టి విద్యాసంస్థల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాస్ కలిశారు ఆమె హై స్కూల్ హెడ్మాస్టర్ గా ఇటీవలే ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మద్దుల శ్రీనివాస్ హెడ్మాస్టర్ రోజా రాణిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే ఆమెను శాలువా తో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మద్దుల శ్రీనివాస్ తో పాటు వీరిశెట్టి విద్యాసంస్థల డైరెక్టర్ కృష్ణంరాజు, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ ను కలసిన బెస్త సంక్షేమ సంఘం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, జూన్ 3**

తిరుపతి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ బెస్ట్ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు తుడా చైర్మన్ దివాకర్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర బెస్త సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వి ముని బాలసుబ్రమణ్యం, నాయకులు మచ్చ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## అశోక్ బాబుకు జిల్లా ఎస్పీ అభినందనలు







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లా పోలీసుశాఖలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్న ఎంఎస్ఎస్ అశోక్ బాబు ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎస్పీ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ ఎఆర్ నాన్ క్యాడర్ ఎస్పీ అశోక్ బాబు షోల్డర్ ప్యాడ్ కు స్టార్ చిహ్నాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందడం చాలా గొప్ప విషయమని, పోలీస్ శాఖలో ఆయన చూపిన అంకితభావం, నిబద్ధత, అత్యుత్తమ సేవలకు ఈ పదోన్నతి ఒక సరైన గుర్తింపు అని తెలిపారు. ఈ పదోన్నతిని సద్వినియోగం చేసుకుంటూ, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తూ, విధినిర్వహణలో మరింత అకింతభావంతో సేవలు అందిస్తూ పోలీస్ శాఖ యొక్క ప్రతిష్ట పెంపొందించాలని, భవిష్యత్తులో మరెన్నో మైలు రాళ్లు అధిగమించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# భారతీయ సంస్కృతిలో యోగ ఆరోగ్యసూత్రం













**త్రిపురాంతకం పెన్ పవర్ జూన్ 03**

భారతీయ సంస్కృతి లో ఆరోగ్య సూత్రమైన యోగ విశిష్టతను అందరికి తెలిపి యోగ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఈనెల 21 న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తెలిపారు. మంగళవారం త్రిపురాంతకం మండల కేంద్రంలోని శ్రీ శ్రీమత్ బాల త్రిపురసుందరీ దేవి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు, యోగాంధ్ర- 2025లో భాగంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వై పాలెం నియోజక వర్గం ఇంచార్జి గుడూరి ఎరిక్షన్ బాబు, దేవస్థానం చైర్మన్ ఐవి సుబ్బారావు లతో పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో ఈ నెల 21న వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొను యోగ కార్యక్రమానికి 5 లక్షల మంది ప్రజలు పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలోని గుండ్లకమ్మ,, త్రిపురాంతకం, పాకల, కొత్త పట్నం బీచ్ తదితర 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈరోజు చారిత్రాత్మకమైన శ్రీ శ్రీమత్ బాల త్రిపురసుందరీ దేవి అమ్మ వారి దేవస్థానం ఆవరణ లో సుమారు రెండు వేల మంది తో యోగా అభ్యాసాన్ని చేయడం జరుగుచున్నదన్నారు. భారత ప్రభుత్వ ప్రతిపాదనతో 2014 సంవత్సరంలో 170 దేశాల ఆమోదంతో ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. భారత సంస్కృతి లో అంతర్భాగం అయిన యోగ ను ప్రతి రోజూ సాధన చేసినట్లయితే దైనందిన జీవితంలో చురుకుగా ఉండటంతో పాటు ఆరోగ్య కరమైన జీవితం సాగించేందుకు వీలుంటుందన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ప్రజలు తమ జీవన విధానంలో యోగాను భాగంగా చేసుకుని ఆరోగ్యమైన జీవనం సాగించాలన్నారు.యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 9.66 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం,100 మందికి మాస్టర్ ట్రైనర్స్ గా యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరు 6415 మందికి శిక్షణ ఇవ్వడం పూర్తయిందని వీరు గ్రామ స్థాయిలో ప్రజలకు యోగ పై శిక్షణ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో మరియు ప్రతి పట్టణ కేంద్రాల్లో యోగ రోడ్డు ను నిర్ధారించి ప్రతి రోజూ యోగ సాధన చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగ ప్రోటోకాల్ ప్రకారం యోగాంధ్ర క్యాంపెయిన్ జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. వై పాలెం నియోజక వర్గం ఇంచార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. యోగ సాధన అనేది మనస్సును లగ్నం చేయడంతో పాటు ఏకాగ్రత పెంపొందడంతో పాటు మనిషి జీవన విధానంలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఇంతమంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ను జీవన విధానంలో భాగం చేసుకోవాలన్నారు. అనంతరం పతాంజలి యోగ గురువు బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, వై పాలెం నియోజక వర్గం ఇంచార్జి ఎరిక్షన్ బాబు, దేవస్థానం చైర్మన్ ఐ వి సుబ్బారావు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిఎంహెచ్ఓ డా వెంకటేశ్వర రావు, పశు సంవర్ధక శాఖ డిడి శ్రీ రవి కుమార్, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ఆలయ ఈఓ శ్రీమతి రజనీ కుమారి, పర్యవేక్షకులు రంగరాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు సుమారు రెండు వేల మంది యోగాసనాలు వేశారు.

## సముద్ర తీరంలో పోర్ట్, షిప్ మేకింగ్ యూనిట్ నిర్మించండి

### కుంకలమర్రు కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి వినతి

### రహదారుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వండి

### రోడ్లు,భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే సాంబశివరావు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

చిన్నగంజాం సముద్ర తీర ప్రాంత అభివృద్ధి కోసం గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ మరియు షిప్ మేకింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు.ఈ మేరకు మంత్రి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశమై వినతిపత్రం అందజేశారు. పోర్టులు షిప్పింగ్ హార్బర్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని, పోర్టు నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నగంజాం తీర ప్రాంతం లాజిస్టిక్స్, షిప్ మానుఫాక్చరింగ్‌కు అనువైన ప్రదేశమని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని చెప్పారు. చిన్నగంజాం ప్రాంతం భౌగోళికంగా పోర్టు నిర్మాణానికి అనువుగా ఉండటంతోపాటు, సముద్ర రవాణా అభివృద్ధికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం (సాధ్యాసాధ్యాల) పై క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించి నివేదిక తెప్పించిందని తెలిపారు. ఓడల తయారీ పరిశ్రమకు అన్ని అనుకూలతలు ఉన్నాయని పలు నివేదికలు వచ్చాయన్నారు. ప్రముఖ షిప్ మేకింగ్ కంపెనీలు ఇక్కడ పోర్టు



నిర్మాణానికి ఆసక్తి చూపుతున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.ఈ ప్రతిపాదనలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సమావేశంలో చర్చిస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. అలాగే కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే కుంకలమర్రు కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి అలాగే పలు రహదారుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర లు ఉన్నారు.

## నిజమైన వెన్నుపోటుదారుడు వైఎస్ జగనే!

### మండిపడ్డ టీఎన్ఎస్ఎఫ్ నేత గౌస్




**పొదిలి, పెన్ పవర్, జూన్ 3**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజమైన వెన్ను పోటుదారుడని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా విమర్శించారు మంగళవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి తలపెట్టిన జూన్ 4 వెన్నుపోటు కార్యక్రమం పట్ల ఆయన తీవ్రంగా ఆక్షేపించారు 20 19 ఎన్నికల ముందు తన సొంత బాబాయి వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారి ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రిగా పాలన చేసిన జగన్మోహన్ రెడ్డి తరువాత సొంత తల్లిని చెల్లిని కూడా మోసం చేసిన విషయం అందరికీ తెలిసిందేనని గౌస్ చెప్పారు జగన్ రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి వెన్నుపోటు రాజకీయాలని కొన సాగించారని ఈ విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిన విషయమేనని గౌస్ ఎద్దేవా చేశారు యువతను గంజాయి మత్తులో దింపి, గుండాలను పెంచి పోషించిన ఘనత జగన్ కే దక్కుతుందని గౌస్ వ్యంగంగా వ్యాఖ్యానించారు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గౌస్ చెప్పారు చంద్రబాబు పాలనను చూసి ఈర్షద్వేషాలతో వైకాపా నాయకులు పసలేని నిందారోపణలు చేస్తున్నారే తప్ప వాటిలో ఏమాత్రం నిజం లేదని గౌస్ ఆక్షేపించారు ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి , వైకాపా నాయకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందాలని గౌస్ హితువు పలికారు.

## నూతన ఎస్ఐ యం. వెంకటేశ్వర నాయక్‌ను కలిసిన టిడిపి నాయకులు



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 3**

నూతనంగా విధుల్లో చేరిన చంద్రశేఖరపురం యస్ఐ యం. వెంకటేశ్వర నాయక్ ని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం కలిసి అభినందనలు తెలిపారు అనంతరం యస్ఐని శాలువ, పూలమాలలతో సత్కరించారు అభినందనలు తెలిపిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, మండల క్లస్టర్ ఇంచార్జి యన్. చిన్న మాలకొండయ్య, మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, వెంకటస్వామి, మండల తెలుగు యువత నాయకులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, క్లస్టర్ ఇన్చార్జీలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, టిడిపి నాయకులు కోటగిరి ప్రసాదు, గురుకృష్ణ, వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## బండలాగుడు పోటీల కరపత్రాలను ఆవిష్కరించిన.. కదిరి బ్రదర్స్

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 3**

సిఎస్ పురం గ్రామంలో రాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ళ మహోత్సవము సందర్భంగా కాపు నాయుడ్లు ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్న బండలాగుడు పోటీల కరపత్రాలను మంగళవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరులు కదిరి ప్రకాశ్ రావు, పార్థసారథి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం ఎంపిటిసి మన్నెపల్లి పెద్దన్న,మన్నెపల్లి రవికుమార్, మన్నెపల్లి శ్రీను,మాజీ ఎంపిటిసి యం. కాశిరెడ్డి,మునగల వెంకట నారాయణరెడ్డి, ఇరగని చలపతి రావు,పట్నం తిరుపతయ్య, నిమ్మల శ్రీనివాసులు, ఖాసీం భాష,మాధవ రావు,మహేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో ఆడాలి - జిల్లా ఎస్పీ

## - ఎస్.పి ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## - పాల్గొన్న పోలీస్ సబ్ డివిజన్ లు.. ఆర్మడ్ రిజర్వ్ విభాగం
















**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

క్రీడాస్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని, గెలుపోటములు ముఖ్యం కాదని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో నిరంతరం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం, వారిలో ఉత్సాహాన్ని క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పెరేడ్ గ్రౌండ్ లో ఒంగోలు, దర్శి, మార్కాపురం, కనిగిరి, ఆర్మడ్ రిజర్వ్, స్వాట్ టీం మరియు ఐటి కోర్ 7 జట్లకు నిర్వహిస్తున్న ఎస్.పి ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించి క్రికెట్ మ్యాచ్ లను ఆసక్తిగా తిలకించారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యం పెంపొందుతుందన్నారు. నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు మరియు సిబ్బంది క్రీడలతో ఒత్తిడి నుండి బయటపడవచ్చున్నారు. క్రికెట్ అంటే అది కేవలం క్రీడ మాత్రమే కాదని గ్రహించాలని, జట్టును స్ఫూర్తిమంతంగా నాయకత్వ లక్షణాలతో నడిపించడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, పోరాట పటిమ వంటి వాటిని పెంపొందించుకోవడానికి ఇది సహకరిస్తుందన్నారు. పోలీసులు ప్రజల సేవలో ఎప్పుడూ ముందుంటారన్నారు. అదే సమయంలో తమ వ్యక్తిగత ఆరోగ్యంపైనా శ్రద్ధ పెట్టాలని, క్రికెట్ వంటి క్రీడలు మనిషిని శారీరకంగా, మానసికంగా దృఢంగా చేస్తాయన్నారు. ఈ మ్యాచ్‌లలో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ, జట్టు సమన్వయం, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, చివరకు విజేతగా నిలిచిన జట్టుకు ఎస్పీ చేతుల మీదుగా ట్రోఫీలు, ఉత్తమ ఆటగాళ్లకు ప్రత్యేక గుర్తింపు తో మెమెంటోలు ఇవ్వబడ్డాయి. పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఈ విధమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనముగా గూడంశెట్టి రవికుమార్ జన్మదిన వేడుకలు



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 3**

మండల జనసేన పార్టీ సీనియర్ నేత కాపు సంఘం నాయకులు గూడంశెట్టి రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీలకతీతంగా రాజకీయ ప్రముఖులు, అభిమానులు, కుటుంబ సభ్యులు వేడుకలకు హాజరయ్యారు గూడంశెట్టి రవికుమార్ జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా పలువు తీసుకొచ్చిన కేక్ లను కట్ చేసి ఆయనకు తినిపించారు.తదుపరి శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ , పేదలకు తనకున్నంతలో ఆర్థిక సహాయం అందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాల్లో తన వంతు సహాయము చేస్తూ రవికుమార్ ప్రజల మనన్నలు పొందారని కొనియాడారు ముమ్ముందు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా గూడంశెట్టి రవికుమార్ మాట్లాడుతూ ఈరోజు నాకు వ్యక్తిగతంగా, ఫోన్ ద్వారా, వాట్సప్ ద్వారా, వివిధ మార్గాల ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పొగాకు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

## - వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

## - నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ - ఎట్టకేలకు ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యలపై పట్టు వదలని విక్రమార్కుడిలా కృషిచేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. జూన్ రెండో వారం నుంచి నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. పొగాకు సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో ఫోన్లో మాట్లాడారు. పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టాలని కోరారు. రేపు క్యాబినెట్లో సైతం పొగాకుపై చర్చిస్తామన్నారు. దీనికి స్పందించిన ప్రభుత్వం జూన్ రెండో వారంలో పొగాకు కొనుగోలుకు రంగం సిద్ధం చేసింది. మార్క్ ఫైడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సుముకుత వ్యక్తం చేసింది. ఇప్పటికే రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మార్కెటింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక అందించనున్నారు. పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు మార్కెట్ యార్డులలో మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. స్వచ్ఛందంగా పంట మార్పిడి దిశగా రైతులు...

రైతాంగం స్వచ్ఛందంగా పంట మార్పిడి దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారని ఎమ్మెల్యే ఏలూరి ప్రిన్సిపల్ సెక్రెటరీ వివరించారు. సాగు విస్తీర్ణం పెరగడం,పంట దిగుబడి రావడం ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ఇప్పటికే రైతులతో పలుమార్లు చర్చించామని పంట మార్పిడికి రైతాంగం సుముఖంగా ఉన్నారని ఈ ఏడాది రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. రైతులు అధిక పెట్టుబడులు తెచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు.

**కంపెనీలు కొనుగోలు లేక..**

ప్రభుత్వం ప్రతినిత్యం పొగాకు కొనుగోలు పై మానిటరింగ్ చేస్తున్న అనుకున్న స్థాయిలో కంపెనీలు పొగాకు కొనుగోలుకు ముందుకు రావడంలేదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పొగాకు కొనుగోలు సంబంధించి మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేసిందని,కంపెనీలు కొనుగోలులో ఎలాంటి పురోగతి లేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి రైతుకు న్యాయం చేసేలా పొగాకు కొనుగోలు చేసేందుకు విస్తృత అధికారాలు వినియోగించనున్నారు. ఉద్యోగ విరమణ చేసిన టుబాకో బోర్డు అధికారులు, ఇతర కంపెనీల ప్రతినిధులు, నిపుణుల సర్వీసును వినియోగించుకోనున్నారు.

**విత్తనాలపై కఠిన నిర్ణయం....**

మార్కెట్ డిమాండ్ కంటే అత్యధికంగా పంట నిల్వ ఉన్న నేపథ్యంలో రైతుల నష్టపోకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. నల్లబర్లీ విత్తనాలు సరఫరా చేసే ఐటిసి, రాజమండ్రి సి టి ఆర్ ఐ లలో అందుబాటులో లేకుండా చర్యలు తీసుకోనుంది.

**కంపెనీలతో ఒప్పందం లేకుండా పంటలు సాగు చేయం...**

ఒక కంపెనీల ఒప్పందం లేకుండా పంటలు వేయబోమని రైతులు తేల్చి చెప్తున్నారు. భవిష్యత్తులో కంపెనీలో ఒప్పందం చేసుకుంటేనే పంటలు సాగు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇప్పటికే రైతాంగం కంపెనీల ఒప్పందం లేకుండా పంటలు సాగు చేయమని ప్రకటించారు. అనేక మంది రైతులు ఈ అంశంపై ముందుకు వస్తున్నారు. తద్వారా పంట కొనుగోలు సమయంలో రైతులకు ఇబ్బందులు తప్పనున్నాయి. భవిష్యత్తులో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ భాగస్వామ్యం చేయనున్నారు. రైతుల భాగస్వామ్యంతో కమిటీలు వేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ప్లాస్టిక్ ని నిషేదిద్దాము పర్యావరణాన్ని కాపాడుదాము

## యం. పి. డి. ఓ. రమణారెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 3**

ప్లాస్టిక్ ని నిషేదిద్దాము పర్యావరణాన్ని కాపాడుదాము అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణం శెట్టి పల్లె గ్రామ సచివాలయం పరిధిలో ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాపుల వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం గురించి జూట్ బ్యాగుల ,గుడ్డ సంచుల వాడకము గురించి షాపు యజమానులకు , ప్రజలకు వివరించారు. షాపు లకు వచ్చే వారు ఖచ్చితంగా గుడ్డసంచులను వెంట తెచ్చుకోవాలని తెలిపారు అనంతరము గ్రామములోని రామాలయం దగ్గర పర్యావరణాన్ని కాపాడటానికి నా దైనందిన జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యత గురించి నా కుటుంబము స్నేహితులు ఇతరులను నిరంతరం ప్రేరేపించడానికి నేను కట్టుబడి ఉన్నాను. అని ప్రతిజ్ఞ చేయించారు , ఈ కార్యక్రమంలో డిప్యూటి యం.పి.డి.ఓ. జె.సి. చెన్నారావు ,ఎస్ బి ఎమ్ ,యం. ఆర్.సి. బాబురావు , పంచాయతీ కార్యదర్శి రాఘవ రావు, గ్రామ సర్పంచ్ దాసరి ఎలిజబెత్ అబ్రహం, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు. పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి




**పెన్ పవర్, కంభం జూన్ 3**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం బుధవారం జరిగే కార్యక్రమం జయప్రదం చేయాలని వైసిపి యువ నాయకుడు షేక్ ఇబ్రహీం కంభం వార్డు సభ్యులు కోరారు. బేస్తవారిపేట బస్టాండ్ నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు వైసిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి హాజరుకానున్నారని. ఈ కార్యక్రమానికి ప్రతి కార్యకర్త కదలి రావాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా టిడిపి ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తూ తాము చేస్తున్న వెన్నుపోటు దినముగా అభివర్ణించడంజరిగింది. కావున ప్రతి కార్యకర్త కదిలి రావాలని పిలుపునిచ్చారు.

# దళిత ఎస్సైపై వైసీపీ తప్పుడు ప్రచారం హేయం

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 03**

ప్రకాశంజిల్లా మద్రిపూడి దళిత ఎస్సై పై వైసీపీ తప్పుడు ప్రచారం దుర్మార్గమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ఆయన వెలగపూడి సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ... విధి నిర్వహణలో భాగంగా మద్రిపూడి ఎస్సై ఎంక్వయిరీ కోసం కొండపి మండలం జాళ్లపాలెంలో వైసీపీ రౌడీషీటర్ ఇంటికి వెళ్లారని, ఆ రౌడీ షీటర్ కుటుంబ సభ్యులే ఎస్సై విధులకు అడ్డుపడి ఎస్సై తమపై దాడి చేసినట్టు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. వాస్తవాలని వక్రీకరించి వైసీపీ నేతలు, బ్లూ మీడియా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలన అంతా జగన్ పోలీసులను ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపులకు వాడుకున్నారని, నేడు కూటమి పాలనలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తూ శాంతి భద్రతలు కాపాడుతున్నారని అన్నారు. నిజాయితీయిగా పనిచేస్తున్న పోలీసులపై వైసీపీ తప్పుడు ప్రచారం హేయమైన చర్య అని మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు పొందాలి



**పీసీపల్లి పెన్ పవర్ జూన్ 3**

కౌలు రైతులు సిసిఆర్ సి కార్డులు పొందాలని ఏఓ ప్రకాశ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు సాగు హక్కుదారు పత్రాలపై మండల స్థాయిలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖల గ్రామ స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ప్రకాశ్ మరియు మండల తహసీల్దార్ అధ్యక్షత వహించి రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట సాగుచేసే భూ యజమానులకు సమానంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు అనగా అన్నదాత సుఖీభవ, పంటల బీమా మరియు ఇన్పుట్ సబ్సిడీ మొదలైన పథకాలను అందించడమేనని తెలియజేశారు .ముందుగా గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకలు ప్రజలకు చెప్పాలని అన్నారు. ముందుగా కౌలు చేసే రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తో పాటుగా అలాగే కౌలు రైతు కూడా తన ఆధార్ కార్డు మరియు పాస్ పార్ట్ సైజ్ ఫోటోను ఫారం 1 కి జత చేసి దానితో పాటు భూ యజమానికి కౌలుదారునకు మధ్య 10 రూపాయల స్టాంప్ మీద పరస్పర ఒప్పందం కుదుర్చుకున్నట్లు వ్రాసుకున్న అంగీకార పత్రాన్ని కూడా జతచేసి గ్రామ రెవెన్యూ అధికారి గారికి దరఖాస్తు చేసుకోవాలి. ఫారం గ్రామ రెవిన్యూ అధికారులు కౌలు రైతు ఇచ్చిన ఫారం వివరాలను పరిశీలించి ఫారం లో ఉన్న విషయాలు వాస్తవమని నిర్ధారించుకున్న తరువాత వారి లాగిన్ లో కౌలు రైతుల వివరాలు, భూ యజమాని యొక్క పొలం వివరాలను నమోదు చేసి సిసిఆర్ సి కార్డు మంజూరు చేయటం జరుగుతుంది. మంజూరు చేసిన సిసిఆర్ సి కార్డు పూర్తి వివరాలను గ్రామ రెవెన్యూ అధికారులు ఫారంలో నమోదు చేసుకుని కౌలు రైతుకి కార్డు సదరు కౌలు రైతుకి అందజేస్తారు. ఫారం సిసిఆర్ సి కార్డు తీసుకున్న తరువాత కార్డు వివరాలను గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు తప్పనిసరిగా గ్రామ స్థాయిలో ఫారం రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను. అలాగే కౌలు రైతులకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందించినా ఇదే రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను. ఫారం కౌలు రైతులలో అర్హత ఉండి ఎవరైనా సిసిఆర్ సి కార్డులు పొందని వారు ఎవరైనా ఉన్న యెడల వారి పూర్తి వివరాలతో తహసీల్దార్ కి దరఖాస్తు చేసుకుని వివరాలను పరిశీలించి నాకు సిసిఆర్ సి కార్డు మంజూరు చేయమని అప్పీల్ చేసుకోవచ్చును. ఫారంభూ యజమానులలో ఎవరైనా మాకు తెలియకుండా మా అనుమతి లేకుండా మా భూమి వివరాలను పలకరించి వేరే రైతులకు సిసిఆర్ సి కార్డు మంజూరు చేసారు , అందువలన పూర్తి వివరాలు పరిశీలించి కార్డును క్యాన్సిల్ చేయగలరని తహసీల్దార్ కి అప్పీల్ చేసుకోవచ్చును. ఈవిధంగా కార్డులు గురించి కౌలు రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఉద్దేశాల ప్రకారం వారికి సకాలంలో పంట రుణాలు ఇప్పించేలా చేయాలని కోరారు. పెద చెరలోపల్లి మండలానికి 1279కార్డులు చేయాలని లక్ష్యం నిర్దేశింపబడినట్లు తెలిపారు.రైతు సోదరులు ఈ కౌలు కార్డులు పొంది సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మరియు గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## నూతన యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మన్నేపల్లి కార్తీక్



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ జూన్ 3**

నూతనముగా స్థానిక యస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన యం. వెంకటేశ్వరనాయక్ ను చంద్రశేఖరపురం మండల తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్, మన్నేపల్లి రవి నాయుడు, మన్నేపల్లి కృష్ణ, సంగిశెట్టి శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర నాయక్ ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## వృద్ధులకు, వికలాంగులకు రేషన్ ఇంటి వద్దకే...



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 3**

పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పుల్లల చెరువు మండల కేంద్రంలో రేషన్ షాపులు ద్వారా 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు,వికలాంగులకు రేషన్ సరుకులు కార్డుదారులకు తహసీల్దార్ రేషన్ సరుకులు అందించారు. ప్రతి గ్రామంలోవీఆర్వో,సచివాలయ సిబ్బందినీ నోడల్ అధికారులుగా నియమించామని ఆయన అన్నారు.మంచంలో ఉన్న వృద్ధులకు, వికలాంగులకునోడల్ అధికారులు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని పుల్లల చెరువు తహసిల్దార్ వెంకటేశ్వరావు ఆదేశించారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ ఆర్మీ కెప్టెన్ మృతి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్3**

రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన ఆర్మీ రిటైర్డ్ కెప్టెన్ చెన్నయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా చెన్నయ్య ను కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం మరింత క్షీణించి మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంత్యక్రియల కోసం చెన్నయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన మృతిపై పలువురు విచారణ వ్యక్తం చేస్తూ చెన్నయ్య కు నివాళులు అర్పించారు.

## వైద్యాధికారిపై వచ్చిన అభియోగాలపై విచారణ డిఎం- హెచ్‌ఓ వెంకటేశ్వర్లు

**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 3**

పుల్లల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కె నాగార్జున గౌడ్ పై వచ్చిన అభియోగాలపై మంగళవారం విచారణ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి టి వెంకటేశ్వర్లు అన్నారు.గతంలో ఏఎన్ఎం, వైద్యాధికారి మధ్య జరిగిన వివాదంలో అభియోగాలు వచ్చాయని,వాటిపై విచారణ చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.వైద్యాధికారిని,ఏ.ఎన్.ఎం,లను,ఆశా కార్యకర్తలను విచారించినట్లు ఆయన తెలిపారు.వారు చెప్పిన విషయాలపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఆయన తెలిపారు.



# కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠంలో ఘనంగా మహా శంఖాభిషేకం

### - శ్రీగిరి దేవస్థానం పక్షాన పీఠాధిపతులకు వస్త్ర సమర్పణ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠం ఉత్తర పీఠాధిపతిగా శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారి పట్టాభిషేక కార్యక్రమాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. మంగళవారం 108 దక్షిణావృత శంఖాలతో నిర్వహించిన మహా శంఖాభిషేకం కార్యక్రమంలో ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త కుమార ఆత్రేయ, ఆలూరు జై శంకర్ శ్రీగిరి దేవస్థానం ప్రతినిధులుగా పాల్గొని కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి.. ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారలకు వస్త్రాలను సమర్పించి వారి దివ్య ఆశీస్సులను అందుకున్నారు, బుధవారం నుండి ప్రారంభం కానున్న శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం కావాలని స్వామీజీలు ఆకాంక్షించారు, శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి, కుమార ఆత్రేయలకు... భక్తులకు పీఠాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు.

## తాటిచెర్ల మోటు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై సమగ్ర సమాచారం సేకరించేందుకు ఉన్నతాధికారుల కమిటీ బృందం పర్యటన

### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పడిన ప్రత్యేక అధికారుల బృందం







**కొమరోలు పెన్ పవర్ జూన్ 3.**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద గత నెలలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పై సమగ్ర వివరాలు సేకరించేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నియమించబడిన ఉన్నత అధికారుల బృందం మంగళవారం ప్రమాద సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. గత నెల 23వ తేదీ మధ్యాహ్నం తాటిచెర్ల మోటు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బాపట్ల జిల్లా స్టూవర్టుపురం గ్రామానికి చెందిన నలుగురు పెద్దలు ,ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులతో కలసి కర్నూలు జిల్లా ద్రోణాచలంలో జరిగిన బంధువుల వివాహ మహోత్సవానికి హాజరై తిరిగి 23వ తేదీ స్టువర్టుపురానికి ఇన్నోవా కారులో బయలుదేరారు. అయితే కారు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగా తాటిచెర్ల మోటు సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న లారీని కారు బలంగా ఢీకొన్నది .ఆ ప్రమాదంలో కారు ముందు భాగం లారీ ముందు భాగం కిందికి చొచ్చుకుపోయింది . ఆ ప్రమాదంలో ఇన్నోవా కారు లో ఉన్న నలుగురు పురుషులు ,ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడి కారులోనే చిక్కుకొని మృతి చెందారు. అదే కారులో వెనుక సీటు లో ఉన్న ఇద్దరు చిన్నారులు మృత్యుంజయులై ప్రాణాలతో బయటపడ్డారు. ఆ మేరకు మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు .కాగా తాటిచెర్ల మోటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ఆరుగురు మృత్యువాత పడిన సంఘటనపై సమగ్ర వివరాలు సేకరించాలని సుప్రీంకోర్టు ఆదేశిస్తూ ఉన్నతాధికారుల బృందాన్ని నియమించింది. ఆ మేరకు ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి వెంకటేశ్వర్లు ,ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి పార్వతేశం , ఒంగోలు ఆర్టీవో సుశీల తో ఏర్పడిన అధికారుల బృందం తో పాటు గిద్దలూరు సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై జి నాగరాజు గిద్దలూరు ఆర్ అండ్ బి ఏ ఈ సుధాకర్ గిద్దలూరు ఎం.వి.ఐ మరియు జాయింట్ ఇన్స్పెక్టర్ క్రైమ్ నెంబర్ 35/2025 కేసు సంబంధించిన నేర స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఆ మేరకు ప్రమాదం జరుగుటకు గల కారణాలను అన్వేషిస్తూ, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను సమీక్షించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ,,గిద్దలూరు పోలీసులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూన్ 3**

పోలినేనిపాలెం గ్రామంలో వీధి లైట్లు మరమత్తులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు గ్రామంలో తిరగాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యలు గుర్తించి మరమ్మతులకు గురైన వీధులైట్లను రిపేర్ చేసినట్లు సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి తెలిపారు. అవసరమైన చోట కొత్త లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యమని, గ్రామంలో ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలిని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని, ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదన్నారు.

## ఉపాధిహామీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు




**పీసీపల్లి పెన్ పవర్ జూన్ 3**

ఉపాధి హామీ పథకం లో సిబ్బంది అవకతవకలు పాల్పడితే అట్టి వారిపై చర్యలు ఉంటాయని ఎంపీడీఓ ఓ ప్రభాకర్ శర్మ హెచ్చరించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ ఆర్ ఈజీ ఎస్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఏలు ఉపాధిహామీ పనిలో కూలీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని అన్నారు. నిబంధనకు విరుద్ధంగా ఎవరైనా అవకతవకలకు పాటు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు . ఈనెల 5న జరిగే అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవానికి సంబంధించి మండల స్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ జహంగీర్ బాషా, ఫీల్డ్ అసిస్టెంట్స్, టి ఏ లు పాల్గొన్నారు.

## సిపిఐ నగర కార్యదర్శి గా శ్రీరామ శ్రీనివాసరావు


**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

సిపిఐ ఒంగోలు నగర మహాసభ లో నగర కార్యదర్శి గా శ్రీరామ శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ప్రకటించారు. సిపిఐ ఒంగోలు నగర మహాసభ మంగళవారం ఒంగోలు నగరంలోని మల్లయ్య లింగం భవన్ లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎమ్మెల్యే నారాయణ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు హాజరయ్యారు. మహాసభలో నగర సమితి సభ్యులు గా 33 మంది తో నగర సమితిని, ఎక్స్ అఫీషియో సభ్యులు గా కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆహ్వానితులుగా 9 మందిని గౌరవ ఆహ్వానితులుగా 7 మందిని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ తెలిపారు. ఈ మహాసభ లో ఒంగోలు నగరానికి రోజువారి మంచినీటి సరఫరా చేయాలని, గత ప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు ఇళ్ల స్థలాలను రెండు సెంట్లు గా మార్చి ఇవ్వడంతో పాటు ప్రభుత్వమే గృహ నిర్మాణాలు చేయాలని, రిమ్స్ హాస్పటల్లో డాక్టర్ల కొర తను. మందుల కొరతలను ఇతర స్టాప్ ను నియమించి వైద్య నిర్ధారణ పరికరాన్ని కొనుగోలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మొత్తం 22 తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.

## ఘనముగా రాచూరి పెద్దమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు

# పుట్ట బంగారం కొరకు పోటెత్తిన భక్తులు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 3**

చంద్రశేఖరపురం పట్టణంలోని వడియ రాజులనగర్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనముగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గ్రామంలోని ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు రద్దీ నెలకొంది ఈ రోజు ఉదయం 8 గంటలకు అమ్మవారి కి పుట్ట బంగారం కొరకు ఊరి సమీపంలో గల పుట్ట దగ్గరకు వెళ్ళుటకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు భక్తులతో కిక్కిరిసినటువంటి వాతావరణం కనిపించింది ఈ సందర్భంగా భక్తులు పుట్ట దగ్గరికి వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం నాలుగు గంటలకు వేలాదిమంది పుట్ట బంగారం సమర్పించేందుకు భక్తులు కదలిరావడంతో జాతర వాతావరణం నెలకొంది అమ్మవారికి పుట్ట బంగారం తెచ్చుటకు పుట్ట దగ్గరకు వెళ్లి అమ్మోరు తల్లి నామస్మరణంతో భక్తులు పుట్ట బంగారం తీసుకొని వచ్చి రాచూరి పెద్దమ్మ తల్లికి సమర్పించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు పూజా కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, యన్. సి. మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, దేవరాజు, తోట చిన్న, కోనంగి వెంకటకొండయ్య, ధనెంకుల నాగరాజు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం

## అవనిగడ్డలో పెద్ద ఎత్తున పట్టుబడిన రేషన్ బియ్యం...





**అవనిగడ్డ, పెన్ పవర్ జూన్ 3**

రేషన్ మాఫియా పై ఉక్కు పాదం మోపుతున్న పోలీసులు... రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ ఎస్పై కె. శ్రీనివాస్ తెలిపారు. అవనిగడ్డ ఎస్పై కె శ్రీనివాస్ కు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఎస్పై తన సిబ్బందితో అవనిగడ్డ పోలీస్ స్టేషన్ ముందు తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న మోపిదేవి మండలం పెదకళ్లేపల్లి గ్రామస్తుడు కుతాడ వెంకన్నకు చెందిన 2,500 కిలోలు, అవనిగడ్డ గ్రామస్తుడు కోసూరు రాజారావుకు చెందిన 2,000 కిలోలు రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరి పై కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు ఎస్.ఐ కె. శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ కె. శ్రీనివాస్ హెచ్చరించారు.

## ఇంటి వద్దకే రేషన్ పంపిణీ



**పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

మంగళవారం ఒంగోలు నగరంలోని రేషన్ షాపు నెంబర్ 0881032 పరిధిలోని రేషన్ కార్డుదారుని ఇంటికి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ స్వయంగా వెళ్లి రేషన్ అందజేశారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరా శాఖాధికారి పద్మశ్రీ, ఒంగోలు తహశీల్దార్ పిన్నిక మధు సూధనరావు, పౌర సరఫరా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో చనిపోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుని కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందజేత

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 03:**

మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశ్రీలక సభ్యుడు గజ్జ శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అతడు జనసేన పార్టీ క్రియా శిలక సభ్యత్వం ఉండటం వలన పార్టీ నుండి ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం మంగళగిరిలోని ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా ఎమ్మెల్సీ కె .నాగబాబు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ కుటుంబ సభ్యులు జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ని కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగ రాజా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే రాజకీయ పార్టీల కార్యకర్తల బాగోగులు గురించి ఆలోచించే పార్టీ జనసేన అని అన్నారు. చనిపోయిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్. సుభాని, పఠాన్ ఖాదర్ బాషా, పాపన హనుమంతరావు, శరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణకు కరాటే శిక్షణ ఉపయోగకరం

- ఎస్పీ అశోక్ బాబు

- కరాటే పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లు అందజేసిన మండవ మురళీకృష్ణ






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

సిద్దార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఒంగోలు హైదర్ క్లబ్ ఆవరణ నందు కరాటే బెల్టు గ్రేడింగ్ ఎగ్జామ్ పోటీలు కరాటే చీఫ్ ఎగ్జామినేషన్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఆర్ ఎస్పి( నాన్ క్యాడర్) ఎంఎస్ఎస్ అశోక్ బాబు మాట్లాడుతూ కరాటే ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి స్కిల్ డెవలప్మెంట్ కు ఎంతో ఉపయోగమని, విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ ముగింపు సందర్భంగా కరాటే గ్రేడింగ్ ఎగ్జామ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ఏపీ ప్రెసిడెంట్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలలో మూడు శాతం క్రీడలకు అవకాశం కలిగించిందని ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలిపారు. స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండవరపు రాఘవ మాట్లాడుతూ కరాటే లో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన సంస్థచే జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పోటీలకు అర్హులని తెలిపారు. కరాటే పోటీల్లో గెలుపొందిన విజేతలకు పసుపు ఆరంజి బ్లూ బ్రౌన్ 3 బెల్టులు తోపాటు సర్టిఫికెట్లను మండవ మురళీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సుబ్బారావు, వద్దేంపూడి సుజాత రావు, కుర్రా భాస్కరరావు, అట్లూరి శ్రీధర్, వల్లపు వెంకటేశ్వర్లు, పీవీ సుబ్రహ్మణ్యం, నేషనల్ ప్లేయర్స్ యశ్వంత్, మహేంద్ర పాల్గొన్నారు. విద్యార్థులు కరాటే డెమో నిర్వహించి ఆహూతులను ఆకర్షించారు.

## వివేకానంద డిగ్రీ కాలేజీలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన.!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03**

శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో ఈరోజు జరిగిన మెగా జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి 383 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా,11 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి వారిలో నుండి 63 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్ లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చల్లపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఈశ్వరరావు, ఘంటశాల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీమతి కె కనకదుర్, కాలేజ్ సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ యార్లగడ్డ శివప్రసాద్, విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ, మాట్లాడుతూ సాధించిన ఉద్యోగంలో మంచి పేరు సంపాదించి ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కనకదుర్గ మాట్లాడుతూ శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో చదువుకొని మరలా తాను చదువుకున్న కాలేజీకి అతిథిగా విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని, చల్లపల్లి లాంటి రూరల్ ఏరియాలో జాబ్ మేళాను నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు మేలు చేస్తుందని, అందరూ మంచి స్థాయికి ఎదగాలని కొరారు.



## హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

- ఎంపీ వల్లభనేని..!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03**

పెడన హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి కృషి చేస్తున్నామని ఎంపీ వల్లభనేని బాల సౌరి అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఉన్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ లను తోటముల ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలసౌరి మాట్లాడుతూ హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పేదల పట్నంలో ఎంతో ప్రాధాన్యం గల సమస్యగా మేము గుర్తించాము. సుమారు 5 కోట్ల రూపాయలు నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కదానితో సాధ్యంకాదు కాబట్టి పారిశ్రామిక సంస్థలతో మాట్లాడటం జరుగుతుందని త్వరలోనే నిధులు మంజూరు అవకాశం ఉందని బాలశౌరి అన్నారు. ఎమ్మెల్యే కాగిత.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన సమస్య అయిన హిందూ స్మశాన వాటిక నిధులు మంజూరు కావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు ఊటుకూరి శివప్రసాద్, అధ్యక్షుడు బొడ్డు దీక్షనందుడు, ఉపాధ్యక్షులు బళ్ళ. ప్రసాద్, కార్యదర్శి వాసా. సాంబశివరావు, కోశాధికారి పూటుకూరి ప్రసాదరావు, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పృద్వి వినోద్, తమ్మా. భీమయ్య, ఉట్ల. మహాదేవ మూర్తి, ఉట్ల. వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు పేటెంట్ జగన్ రెడ్డి

– ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు ఐదేళ్లు నరకం

– ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ధ్వజం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 03**

రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్.. జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. 4వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై తీవ్ర స్థాయిలో దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటన లో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం జగన్ రెడ్డి చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆ కుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్ కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది జగన్ రెడ్డి కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామాని తెలియజేశారు.

## 4వ తేదీన కొమరోలు లోని నరసింహస్వామి ఆలయం వద్ద ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.

**కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు హాజరు కావాలని మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ విజ్ఞప్తి.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు పట్టణ ప్రజలకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో కొమరోలు లోని నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న ఓవర్ హెడ్ ట్యాంకు భూమి పూజ కార్యక్రమం ఈనెల 4వ తేదీ నిర్వహించనున్నట్లుగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. కొమరోలు పట్టణంలో ఆరె మరాఠీ కాలనీ, ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో గతంలో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు .అయితే ఆరె మరాఠీ కాలంలో నిర్మించిన ట్యాంకు మాత్రమే పట్టణ ప్రజలకు నీటి సౌకర్యం అందిస్తున్నది. దీనితో పట్టణ ప్రజలు సక్రమంగా నీటి సౌకర్యాలు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు పట్టణంలో మరో ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ మేరకు కొమరోలు పట్టణంలోని నరసింహ స్వామి ఆలయం పక్కన మరో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు .అందులో భాగంగా ఈ నెల నాలుగవ తేదీ ఉదయం 10 గంటలకు నూతన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఆ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి , అధికారులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఆయన తెలిపారు .కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, జనతా పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకటేశ్వర్లు యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# కొమరోలు మండల సరిహద్దులో వద్ద పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం, ముగింపులను తెలియజేస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన పోలీసులు.

గిద్దలూరు సిఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సరిహద్దులలో కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం ముగింపు సూచిక బోర్డులు ఏర్పాటు










**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు మండల సరిహద్దులలో కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం ముగింపులను తెలియజేస్తూ పోలీసులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు .కడప- అమరావతి జాతీయ రహదారిపై, అనంతపురం అమరావతి జాతీయ రహదారుపై కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ప్రారంభం, ముగింపు లతోపాటు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై నాగరాజు ఫోన్ నెంబర్లను డిస్ప్లే చేస్తూ సూచికపోరులను ఏర్పాటు చేశారు.. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గిద్దలూరు సీఐ రామకోటయ్య, ఆధ్వర్యంలో కొమరోలు ఎస్సై నాగరాజు మండల సరిహద్దులలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు..దీనితో ప్రయాణికులకు కొమరోలు మండల సరిహద్దులు, కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధి ని సులభంగా తెలుసుకునేందుకు అవకాశం ఉండడం తోపాటు అత్యవసర సమయాలలో వాహనదారులు ప్రజలు సమాచారాన్ని తెలియజేసేందుకు మరియు పోలీసుల సహకారాన్ని పొందేందుకు వీలుగా సూచిక బోర్డులలో గిద్దలూరు సీఐ,,కొమరోలు ఎస్ఐల ఫోన్ నెంబర్లను డిస్ప్లే చేశారు .దీనితో బోర్డులలోని ఫోన్ నెంబర్లు వాహనదారులకు, ప్రయాణికులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలవని సిఐ రామకోటయ్య,,కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు. కావున ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సూచిక బోర్డుల పై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మండల సరిహద్దులలో ఫోన్ నెంబర్లతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం పట్ల వాహనదారులు, ప్రయాణికులు , ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తూ గిద్దలూరు సిఐ రామకోటయ్యకు, కొమరోలు ఎస్సై నాగరాజుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు .

# ప్రజా సంక్షేమమే ఎన్డీయే కూటమి ధ్యేయం

ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతాం

వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 3**

ప్రజా సంక్షేమమే ఎన్డీ యే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారులో 65 సం లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రేషన్ అందించారు. జూన్ 1వ తేదీ నుంచి ప్రతి నెల 5వ తేదీలోపు 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డీలర్లు స్వయంగా ఇంటి వద్దకే తీసుకువచ్చి రేషన్ సరుకులు అందిస్తారని, ప్రతీ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8.00 నుండి 12.00 వరకు సాయంత్రం 4.00 ల నుండి 8.00 ల వరకు రేషన్ పంపిణి చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. పేద ప్రజలకు ప్రతీ ఒక్కరికి రేషన్ అందించాలనే ఉద్దేశంతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇచ్చిన హామీలన్నిటిని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఇప్పటికే అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నెల 1వ తేదీన పెన్షన్లు అందించటం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం అయినప్పటి నుంచి ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాలోకి 15వేల రూపాయలు, రైతులకు అన్నదాత పథకం ద్వారా రూ. 20 వేలు నగదు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం చేపట్టబోతుందని, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ అంజమేయరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి .బాలయ్య వార్డ్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఇడమకళ్ళు గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురు అరెస్టు

**పేకాట ఆడుతున్న వారి నుంచి 4,200నగదు స్వాధీనం.**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 3**

కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామ పొలాలలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 4,200 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. ఎడమకల్లు గ్రామ పొలాల్లో కొందరు పేకాట ఆడుతున్నట్లుగా పక్కా సమాచారం అందుకున్న కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తన సిబ్బందితో మారువేషంలో సినిమా పక్కీలో దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు .ఆ మేరకు వారి వద్ద ఉన్న 4,200 నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ నాగరాజు చెప్పారు..అనంతరం వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని ఎస్ఐ తెలిపారు. పేకాట, కోడిపందాలు తదితర జూదాలతో పాటు నాటు సార తయారీ ,విక్రయాలు సాగించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడం చట్టరీత్య నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కావున ప్రజలు జూదాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం తమ ఫోన్ నెంబర్ 9121102190 కు తెలియజేయాలని, సమాచారం తెలియజేసిన వారి పేర్లను రహస్యంగా ఉంచగలమని ఎస్సై నాగరాజు వివరించారు.

# కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ మళ్లీ ఎంపిక

వెంకటేశ్వర్లు యాదవ్ను మండల టిడిపి అధ్యక్షులుగా ఎంపిక చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

**కొమరోలు పెన్ పవర్ జూన్ 3.**

కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బోనేని వెంకటేశ్వర్లు యాదవులను మళ్లీ ఎంపిక అయ్యారు. వెంకటేశ్వర్లు యాదవ్ గత మూడు ఏళ్లుగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీ అధిష్టానం ,గిద్దలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలు సూచనలు సలహాల మేరకు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు .పార్టీ ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలను వెంకటేశ్వర్లు యాదవ్ చేపట్టి నిర్వహించారు. దీనితో పార్టీ మండలంలో మరింత బలపడింది . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పార్టీ అధిష్టానం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలు సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తున్నారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును పోలీసులు కర్నూలు జిల్లాలో అరెస్టు చేసి గుంటూరుకు రోడ్డు మార్గంలో తరలిస్తున్న సమయంలో వెంకటేశ్వర్లు యాదవ్ తన అనుచరులు కార్యకర్తలతో తాటిచెర్ల మోటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఒక వైపు పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ అదరక బెదరక నిరసన చేపట్టారు. కాగా వెంకటేశ్వర్లు యాదవ్ పదవీకాలం ఈ ఏడాది మార్చి నాటికి ముగిసింది .దీనితో కొమరోలు మండలానికి మరో నాయకుడిని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమిస్తారని పలువురు భావించారు. ఆ మేరకు కొందరు నేతలు ప్రయత్నాలు కూడా చేశారని సమాచారం. అయితే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి అత్యంత సన్నిహితునిగా, విశ్వాస పాత్రునిగా మెలుగుతూ, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వెంకటేశ్వర్లు యాదవును మళ్లీ కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేసిన సిఫారసు విజ్ఞప్తి మేరకు పార్టీ అధిష్టానం భూమిని వెంకటేశ్వర్లు యాదవ్ను కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మళ్లీ నియమించింది . మరోరెండు సంవత్సరాలపాటు ఆ పదవిలో వెంకటేశ్వర్లు యాదవ్ కొనసాగనున్నారు



.తన సేవలను గుర్తించిన అధిష్టానం, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తనను మళ్ళీ కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల వెంకటేశ్వర్లు యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, పార్టీ అధిష్టానానికి, గిద్దలూరు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధికారంలో ఉన్న ,ప్రతిపక్షంలో ఉన్న తాను మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, మరో రెండు సంవత్సరాల పాటు ఆ పదవికి వన్నె తెచ్చి, పార్టీ అభివృద్ధికి ,ప్రజా సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిని నయం చేయవచ్చు.. జిల్లా కలెక్టర్

**అధునాతన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ యూనిట్ జీవన్ రథ్ బస్సును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎంపీ బాలశౌరి..!**








**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03:**
ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిని గుర్తించి పూర్తిగా నయం చేయవచ్చని, అందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కృత్తివెన్ను మండలం, చినగొల్లపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి భారత్ ఎలక్ట్రానిక్స్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులతో సమకూర్చబడిన రూ.4 కోట్ల విలువైన అధునాతన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్, డయాగ్నస్టిక్ యూనిట్ జీవన్ రథ్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా దానికి సంబంధించిన చికిత్సలు తీసుకొని వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని, అపోహలు, భయం వీడి వైద్య పరీక్షలు చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ పరీక్షలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంతో కృషి చేసి అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన దాదాపు రూ.4 కోట్ల విలువైన బస్సును ప్రజలకు అందించారని, అది కేవలం ఒక వాహనం కాదని, ప్రాణాలను నిలిపే ఒక వ్యవస్థను అందించారని ఆయన అభినందించారు. క్యాన్సర్ ను గుర్తించడంలో ఉపయోగపడే అత్యాధునిక వైద్య పరికరం పెట్స్ స్కానర్ను కూడా సిఎస్ఆర్ నిధులతో సమకూర్చేందుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఎంపీని కోరారు. ఈ కార్యక్రమం సజావుగా నడిచేందుకు కృషి చేస్తున్న మచిలీపట్నం జీజీహెచ్, పిన్నమనేని సిద్ధార్థ కళాశాల సిబ్బందికి, అదేవిధంగా వాహన నిర్వహణ బాధ్యతలకు



సహకారం అందిస్తున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులకు ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ధనిక, పేద అనే తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారితో మరణించేవారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతోందని, బాధితులు సకాలంలో అందుకు సంబంధించిన వైద్య పరీక్షలు చేసుకోకపోవడం దానికి ముఖ్య కారణమని పేర్కొన్నారు. జీవితం ఎంతో విలువైందని, ప్రతి మహిళ రోజులో ఒకటి రెండు గంటలు సమయం కేటాయిస్తే, వారి గ్రామంలోనే అందుబాటులో ఉన్న వాహనంలో వైద్య పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. పరీక్షల్లో దురదృష్టవశాత్తు క్యాన్సర్ ఉన్నట్లు తేలితే అది మొదటి దశ అయితే వ్యాధిని పూర్తిగా నయం చేసేందుకు అవకాశం ఉందని, అదే మొదటి దశ కాకుండా వేరే దశలో ఉంటే వ్యాధి తీవ్రతను తగ్గించే విధంగా వైద్యం చేయించుకోవలసి ఉంటుందన్నారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ వాహనం ఏర్పాటు చేశామన్నారు. వాహనంలో ఒక రేడియోలజిస్ట్ తో పాటు ఇతర వైద్య సిబ్బంది ఉంటారని, అల్ట్రా సౌండ్, మామోగ్రఫీ, కాల్పోస్కోపి, హెమటాలజీ, కెమికల్ అనలైజర్, బ్లడ్ టెస్ట్, ఎక్స్ రే, ఇతర టెస్టులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థన మేరకు క్యాన్సర్ ను గుర్తించే అత్యాధునిక వైద్య పరికరం పెట్స్ స్కానర్ను త్వరలో సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజల సౌకర్యార్థం చిన్న గొల్లపాలెం గ్రామంలో గతంలో కెనరా బ్యాంకును ఏర్పాటు చేశామని, ప్రభుత్వం ద్వారా బ్యాంక్ అందిస్తున్న స్కీములను పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు ఇప్పటికే మంజూరు చేశామని, మరో రూ.50 లక్షలు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామ తీరం వద్ద కోతకు గురైన సముద్రం ఒడ్డుకు సంబంధించి అవసరమైన రక్షణ చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఆక్వా సాగు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, విద్యుత్ చార్జీలు తగ్గింపు ఉత్తర్వులు ప్రభుత్వం త్వరలోనే జారీ చేయనున్నదని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి తాగునీరు అందించడానికి కృష్ణానది నుండి నేరుగా పైపులైను నిర్మాణం చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు ఎంపీ తెలిపారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు ఇది ఒక గొప్ప అవకాశమని, మొహమాటపడకుండా ముందుకు వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. శరీరంలో వచ్చే ప్రతి గడ్డ క్యాన్సర్ గడ్డ కాదని, దానిని నిర్ధారించుకోవడానికి ఈ విధమైన పరీక్షలు ఉపయోగపడతాయని, ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, వైద్యులు హీనా, సందీప్, సూర్య, కృత్తివెన్ను మండలం జడ్పీటిసి మైలా రత్నకుమారి, కూటమి నాయకులు బండి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపనకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ఆహ్వానం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 03**
మండలంలోని గణపవరం గ్రామ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మరియు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గురువారం మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిశారు. గణపవరం గ్రామంలో నిర్మించనున్న అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవానికి రావాలని ఈ సందర్భంగా వారు ప్రత్తిపాటి పుల్లారావును సాదరంగా ఆహ్వానించారు. ఈ నెల జూన్ 5, 2025 గురువారం ఉదయం 7:52 నిమిషాలకు అయ్యప్ప స్వామి దేవాలయం నూతన శంకుస్థాపన మహోత్సవం జరగనుంది. ఈ ఆలయ నిర్మాణానికి స్థల దాతలు దివంగత మండలనేని లక్ష్మయ్య కాగా, వారి కుమారులు మండలనేని శ్రీనివాసరావు, మండలనేని వెంకటేశ్వర్లు, మరియు మండలనేని సుబ్బారావు ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ శంకుస్థాపన మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## సిద్ధి గణపతి, అభయాంజనేయస్వామి వార్ల గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 03:**
యడ్లపాడు : శ్రీ సిద్ధిగణపతి, శ్రీ అభయాంజనేయస్వామి, సీతలాంబ తల్లి బొడ్డురాయి ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా తలపెట్టిన గ్రామోత్సవాన్ని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. మంగళవారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో జరిగిన గ్రామోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి ప్రజలతో కలిసి స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన హోమంలో పాల్గొని అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతం ప్రతిష్ఠా మహోత్సవ ఏర్పాట్లపై గ్రామస్తులు, కార్యక్రమాల నిర్వాహకులతో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, స్వామివార్ల అనుగ్రహం లభించేలా శాస్త్రోక్తంగా, సంప్రదాయ బద్ధంగా ప్రతిష్టామహోత్సవం నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, ముద్దన నాగేశ్వరరావు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, శంకర్రావు, గట్టినేని విజయ్ సాయి, పోపూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ముద్దన పార్థసారథి, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ సమావేశంలో ఆర్ఎంపీల సమస్య చర్చించాలి కొండి శెట్టి సురేష్



**పెన్ పవర్ గుంటూరు..**
భారత దేశంలో గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పైసలు లేకున్నా ప్రథమ చికిత్స చేసే గ్రామీణ వైద్యులు ప్రజలు దేవుడితో సమానంగా భావిస్తారు భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు భారతదేశంలో ఎన్ని విధాలుగా అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ శాశ్వత పరిష్కారం కానీ సమస్య గ్రామీణ వైద్యుల సమస్య నాయకులు మంత్రులు ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామీణ వైద్యులను సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటారు అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం అపాయింట్మెంట్ కూడా ఎవ్వరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ని నమ్మి మోసపోవడం గ్రామీణ వైద్యులకు ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్నది నేటికి గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమస్యను పరిష్కరిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నరు పేదవాడికి ప్రథమ చికిత్స భారత దేశవ్యాప్తంగా 75% ఒక గ్రామీణ వైద్యులు మాత్రమే చేయుచున్నారు డాక్టర్లు లేని మండలాలు వేల సంఖ్యలో ఉన్నాయి ప్రజలు నమ్మకం గ్రామీణ వైద్యుడు ప్రజలు కోరుకునేది గ్రామీణ వైద్యుడు చేత ప్రథమ చికిత్స కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కార్పొరేట్ ఆసుపత్రుల స్థాపించి లక్షల బిల్లులకు భయపడి ప్రజలు మొదటగా వైద్యం కోసం గ్రామీణ వైద్యుడు దగ్గరికి మాత్రమే వెళతారు నాటి నుండి నెట్వర్క్ నిస్వార్థ సేవ చేయుచున్న గ్రామీణ వైద్యులు కుటుంబ సభ్యుల వలె ప్రజలతో కుటుంబ సభ్యులు గా ఉంటూ ప్రభుత్వం చేయుచున్న మంచి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఒక కుటుంబ సభ్యుని వలె ప్రజలకు తెలియజేస్తారు ప్రజల చేత ప్రజా డాక్టర్ గారు పిలవబడే గ్రామీణ వైద్యులు ప్రజల మండలాలతో ప్రజల ఆశీస్సులతో నేటికీ జీవనం సాగించుచున్నారు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యాలు కోట్లు ఖర్చుపెట్టి గ్రామీణ వైద్యుల వ్యవస్థను తొలగించాలని నిర్మూలించాలని న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ ప్రజల మద్దతుతో ప్రజలకు ప్రథమ చికిత్స వైద్యం చేయుచున్నరు గ్రామీణ వైద్యులను తొలగించడం కష్టసాధ్యమని తెలపడం జరిగింది. కొందరు స్వార్థపరులు కార్పొరేట్ ఆసుపత్రి యాజమాన్యం కొందరు అవినీతి అధికారులు తో కలిసి గ్రామీణ వైద్యుల మీద దాడులు చేయించి భయభ్రాంతులకు గురి చేయుచున్నారు న్యాయస్థానానికి ఆధారాలు సేకరించుట కొరకు కొందరు అధికారులు కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులతో కుమ్మక్కు అయి గ్రామీణ వైద్యుల మీద దాడులు నిర్వహించి వారి మీద కేసులు బనాయించి గ్రామీణ వైద్యుల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రయత్నాలు చేయుచున్నారు నిత్యం ప్రజా సేవలో ప్రథమ చికిత్స చేయు ప్రాణాలు సైతం లెక్కచేయక కుటుంబాన్ని సైతం వదిలి ప్రజలకు ప్రజలు చికిత్స చేయుచున్న గ్రామీణ వైద్యులను ఎన్ని విధాలుగా భయభ్రాంతులకు గురి చేసినప్పటికీ కొందరు అవినీతి అధికారులు దొంగ నాయకులు రౌడీ లు ప్రభుత్వం నికి వ్యతిరేకంగా పని చేయు దళాలు కొందరు స్వార్థపరులు బెదిరించి నప్పటికీ నవ్వుతు ప్రజల సహకారంతో వారి జీవనం సాగించు చున్నారు అని జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు తన కార్యాలయంలో ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగులకు భారీ గా ఉద్యోగ అవకాశాలు**



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 3**
శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో ఈరోజు జరిగిన మెగా జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి 383 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా,11 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి వారిలో నుండి 63 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్ లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చల్లపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ఈశ్వరరావు గారు మరియు ఘంటసాల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ శ్రీమతి కె కనకదుర్గ గారు, కాలేజ్ సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ యార్లగడ్డ శివప్రసాద్ గారు, విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీం గారు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లు అందించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐ గారు మాట్లాడుతూ సాధించిన ఉద్యోగంలో మంచి పేరు సంపాదించి ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. శ్రీమతి కనకదుర్గ గారు మాట్లాడుతూ శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజీలో చదువుకొని మరలా తాను చదువుకున్న కాలేజీకి అతిథిగా విచ్చేయడం చాలా సంతోషంగా ఉందని, చల్లపల్లి లాంటి రూరల్ ఏరియాలో జాబ్ మేళాను నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు మేలు చేస్తుందని, అందరూ మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ పెమ్మసాని రమేష్ బాబు మరియు ఇతర అధ్యాపక బృందం పర్యవేక్షించారు.

| | |
|---|---|
| టాటా ఎలక్ట్రానిక్స్ | : 11 |
| ముత్తూట్ ఫైనాన్స్ | : 12 |
| స్లైడర్ | : 06 |
| మెడ్ ప్లస్ | : 11 |
| టెక్ మహేంద్ర | : 07 |
| గూగుల్ పే | : 05 |
| బ్లిన్ కిట్ | : 06 |
| నవత | : 06 |
| మొత్తం | : 63 |

ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి జీవితముగా కనిష్టంగా నెలకు 16000 నుండి గరిష్టంగా 34000 రూపాయలు నిర్ణయించబడినది.

## యోగాంధ్ర 2025, అనుపు మాచర్ల మండలం




**మాచర్ల : జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**
శ్రీయుత జిల్లా కలెక్టర్, పల్నాడు వారు శ్రీయుత జాయింట్ కలెక్టర్, పల్నాడు, శ్రీయుత జిల్లా రెవిన్యూ అధికారి, పల్నాడు వారు శ్రీయుత రెవిన్యు డివిజినల్ అధికారి, గురజాల వారు ఈరోజు ఉదయం 06.30 గంటలకు మాచర్ల మండలం అనుపు నందు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేదరు. ఈ కార్యక్రమములో అందరి జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు, వార్డు/గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలు అందరు పాల్గొనేదరు. కావున సమాచారం తెలియజేయుటమైనది.

# మలేరియా మాసోత్సవాలు

**మాచర్ల జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**

మాచర్లలోని యూపీహెచ్ సి కోర్ట్ బజార్ ప్రాంతంలో మలేరియా అవగాహన ర్యాలీ డాక్టర్ ద్రాక్షయని గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి డాక్టర్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను సుబ్రంగా ఉంచుకొన్నవాలేనని మరియు నీటి నిల్వలను సుబ్రంగా ఉంచుకొన్నవాలేనని, దోమతేర్లు వాడవలేనని, అన్నారు. ఈ కార్యక్రమం లో మలేరియా అధికారి లక్ష్మయ్య, శ్రీనివాసరావు, సూపెర్వైజర్ నాగేశ్వరావు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆషా లు పాల్గొన్నారు. ఇట్లు వైద్యాధికారి. మాచర్ల.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# మచిలీపట్నం సంస్కృతిని దశదిశల ఇనుమడింప చేసే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలు

## ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర











**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, జూన్, 03:**

మంగళవారం ఉదయం మంత్రివర్యులు నేతృత్వంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, శాప్ చైర్మన్, భైరవంచిత్రం పునీత్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు మసుల ఫెస్ట్ 2025 విజయవంతం కోరుతూ రెండు కిలోమీటర్ల పరుగు (2 కె రన్ )నిర్వహించారు. ఈ సందర్భంగా డిజె సౌండ్, మసులా ఫెస్ట్ ప్రోమో పాటలు, డాల్ఫిన్ వేషదారుల నృత్యాలతో నగరం దద్దరిల్లిపోయింది. డాల్ఫిన్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలందరూ ముఖ్యంగా యువత ఉగ్రూతలూగారు. లక్ష్మీ టాకీస్ వద్ద మంత్రివర్యులు స్వయంగా డాల్ఫిన్ వేషదారులతో చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరగనున్న మంగినపూడి బీచ్ ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాలను ప్రోత్సహించే విధంగా 2కే రన్ లో పాల్గొనేందుకు వచ్చిన భైరవం చిత్రం యూనిట్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజు దర్శకులు విజయ్ కనకమెడల నిర్మాత శ్రీధర్ లను మంత్రి అభినందించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ మచిలీపట్నాన్ని ఒక పర్యాటక కేంద్రము సాంస్కృతిక కేంద్రం గానే కాకుండా ఆర్థికంగానూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగాను తీర్చిదిద్దేందుకు మంత్రి కొలు రవీంద్ర కృషి చేస్తున్నారన్నారు. ఉత్సవాల ద్వారా దేశవ్యాప్తంగా మచిలీపట్నం పేరు ప్రఖ్యాతులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవాలలో బీచ్ కబడ్డీ, కయా కింగ్ వంటి జాతీయ క్రీడల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానం మేరకు సినిమా రంగం మీ వెంటే ఉంటామని చిత్ర యూనిట్ ముందుకు రావడం ఆనందదాయకమన్నారు. సినిమా దర్శకులు కనకమెడల విజయ్ మాట్లాడుతూ బీచ్ ఉత్సవాలను విజయవంతం చేయడానికి విచ్చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భైరవం చిత్రాన్ని కూడా విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సినీ హీరో మంచు మనోజ్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలలో పాల్గొనేందుకు మచిలీపట్నం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఒకప్పుడు భారతదేశంలోనే రెండవ ఓడరేవుగా బందరు కోర్టు విరాజిల్లిందన్నారు. మరలా ఆ పోర్టు నిర్మాణం చేపట్టిన ముఖ్యమంత్రికి వందనం అంటూ సెల్యూట్ చేశారు. శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడలకు మంచి ప్రోత్సాహాన్ని ఇస్తున్నారన్నారు. సినిమా రంగంలో కూడా క్రీడలు నిర్వహించేందుకు ఎంతో ఆసక్తితో చర్చిస్తున్నారన్నారు. మరో సినీ హీరో నారా రోహిత్ మాట్లాడుతూ మంగినపూడి బీచ్ ఉత్సవాలకు టూ కే రన్ లో పాల్గొనాలని ఆహ్వానించినందుకు చాలా ధన్యవాదాలు అన్నారు. బీచ్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ధన్యవాదాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే అందరికీ తెలుస్తుందని, మచిలీపట్నానికి చారిత్రాత్మక వైభవం బ్రిటిష్ కాలం నాటి నుంచి ఈ పోర్టు నుండే అరుకుల రవాణా జరుగుతుండేవని తెలుస్తోందన్నారు. పోర్టును మరలా నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. మచిలీపట్నం చారిత్రాత్మక ప్రాంతమని ఇంకా అభివృద్ధి చెందాలన్నారు.ఎండను సైతం లెక్కచేయక 2 కే రన్ లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం మంత్రివర్యులు కాగడాను వెలిగించి పట్టుకొని టూ కే రన్ లో ముందుకు సాగారు. ఈ 2కె రన్ లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, డిఎస్డివో ఝాన్సీ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ కుంచె నాని, రొండి కృష్ణ తదితర అధికారులు ఆనదికారులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధే గీటురాయి..!

## -వేల కోట్ల నిధులతో అభివృద్ధి పరుగులు..! -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల : జూన్ 03 ( పెన్ పవర్ న్యూస్)**

కూటమి ప్రభుత్వం 365 రోజుల పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా క్షేమం, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ 365 రోజుల పాలనలో నియోజకవర్గ పరిధిలో 360 డిగ్రీస్ లో నభూతో నభవిష్యతి అన్నట్లు అభివృద్ధిని ప్రజలు చూశారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడాది పాలనలో వేల కోట్ల నిధులు కేటాయించి మాచర్ల నియోజకవర్గాన్ని ఆధునీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



**రూ. 178 కోట్లతో ప్రధాన రహదారులు ఆధునీకరణ..!**

గత రాక్షస పాలనలో మాచర్ల నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధిని నోచుకోలేదని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు గుంటల మయంగా మారి, ప్రజా రవాణా దుర్భరంగా తయారైందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే దాదాపు రూ.175 కోట్ల నిధులతో నియోజకవర్గంలో ప్రాథమికంగా ప్రధాన, ప్రధాన రహదారులను కలిపే అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశామని ఆయన పేర్కొన్నారు. అంతేకాక గ్రామీణాభివృద్ధికి పెద్ద పేట వేస్తూ.., రూ 16 కోట్లతో సీసీ రోడ్లను నిర్మించామని ఆయన వివరించారు.

**తాగునీటికే అగ్రతాంబూలం..!**

జల జీవన మిషన్ ద్వారా నియోజకవర్గంలో మారుమూల తండాలకు సైతం శుద్ధ జలాలను అందించే లక్ష్యంతో రూ. 600 కోట్లు, మాచర్ల పట్టణ తాగునీటి అవసరాలకై అమృత స్కీం ద్వారా రూ.117 కోట్లు నిధులను కూటమి ప్రభుత్వం కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా శుద్ధ జలాలను అందించే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

**అత్యున్నత ప్రమాణాలతో విద్యకు మౌలిక సదుపాయాలు..!**

నియోజకవర్గంలో విద్యాలయాల్లో మౌలిక వసతులు పెంపొందించి, నూతన భవనాల నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను కేటాయించిందని ఎమ్మెల్యే జూలకంటి ఉద్ఘాటించారు. నియోజకవర్గ పరిధిలోని రూరల్ మండలం తాళ్లపల్లి నందు రూ. 25 కోట్ల తో నూతనంగా కేంద్రీయ విద్యాలయం నిర్మాణం, కారంపూడి, దుర్గి, వెల్దుర్తి మండలాల్లో కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాల, మోడల్ స్కూల్స్ నందు నూతనంగా అదనపు భవనాలు, వసతి గృహాలకు రూ. 8 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఏపీ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ అహర్నిశలు పాతుపడుతున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

**వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచితస్థానం..!**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏడాదిలో నియోజకవర్గం లో వ్యవసాయం, పాడి పరిశ్రమకు సముచిత స్థానం కల్పించిందని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఎన్ఎస్పీ కాలువ పూడిక తీత పనులకు రూ. 4 కోట్ల 50 లక్షలు, నియోజకవర్గ పరిధిలో దాదాపు రూ. 3 కోట్లతో 125 మినీ గోకులాలకు ఖర్చు చేయగా.. రూ. 18 లక్షలు విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేసినట్లు ఆయన చెప్పారు. అలానే రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటూ రైతును ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వ అనేక సంస్కరణలు తీసుకొస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**శిఖరాగ్రంలో సంక్షేమం..!**

కూటమి ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గంలో దాదాపు 41 వేల 749 మంది అరులకు రూ. 235 కోట్ల, 32 లక్షల, 82 వేలు పంపిణీ చేసి.., ఆదుకుందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. అలానే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 5 కోట్లను ఆపదలో ఉన్న వారికి వైద్య ఖర్చులు నిమిత్తం అందజేసినట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన అన్నీ వర్గాలకు వారికి ఆర్థిక ఊతాన్ని ఇచ్చేందుకు వ్యక్తి గత రుణాలు, మహిళా సాధికారితకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన వివరించారు.

**పర్యటకాభివృద్ధికి ఊతం..!**

పర్యటకంగా వెనకబడ్డ నాగార్జున సాగర్ కు జవసత్వాలను తీసుకొచ్చేందుకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయల ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా ఆయన చొరవ చూపారన్నారు. బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాటకంగా ఆదాయం పెంచడాన్ని కూటమి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందని చెప్పారు. వెనకబడ్డ ఎగువ పల్నాడు పర్యాటకంగా ప్రగతిని సాధిస్తే..,యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కట్టుబడి పని చేయడం నియోజకవర్గ ప్రజలు అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి హర్షం వ్యక్తం చేశారు.

# పీడ విరగడై నేటికి ఏడాది కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి

**పెన్ పవర్ గుంటూరు జూన్. 3**



ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలనతో కుక్కలు చింపిన విస్తరిలా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడమంటూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని , ప్రజల నమ్మకాన్ని అనుక్షణం నిలబెట్టుకుంటూ కూటమి నేతలు సుపరిపాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మోదీ సహకారం , చంద్రబాబు , పవన్ కళ్యాణ్ ల భాధ్యతాయుతమైన పాలనతో ఆంధ్రప్రదేశ్ కు మహర్ధశ పట్టిందని అయన అనందాన్ని వ్యక్తం చేశారు. జగన్ సైకో పాలనకు ప్రజలు శాశ్వత ఘోరీ కట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం శ్రీనివాసరావుతోటలో పీడ విరగడై ఏడాది అంటూ కరపత్రాలను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు. వైసీపీ పాలన అంతంతో రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పయనిస్తుందన్నారు. వైసీపీ నియంతృత్వ పాలనలో ప్రజలు క్షణక్షణం బిక్కు బిక్కు మంటూ గడిపారన్నారు. తమ ఐదేళ్ళ పాపాలకు పశ్చాత్తాపం చెందాల్సింది పోయి వెన్నుపోటు దినం అంటూ వైసీపీ నేతలు కొత్త డ్రామాలకు తెరతీయటం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఛీత్కరించుకున్నా వై కా పా నేతలు తమ మూర్ఖత్వాన్ని వీడలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల విస్పృంకల దోపిడీతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్థమైనా ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని వరుస క్రమంలో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో పారదర్శకత , జవాబుదారీతనం , బాధ్యతాయుతమైన పాలనతో సుపపాలన అందిస్తున్న చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లకు ప్రజల ఆశీస్సులతో పాటూ భగవంతుని ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు రవీంద్ర , కొత్తకోటి ప్రసాద్ , మెహబుబ్ బాషా , నండూరి స్వామి ,గుట్టమళ్ళ బద్రి , వడ్డే సుబ్బారావు , స్టూడియో బాలాజీ , అడపా బాలకృష్ణ, పగిడిపోగు రమేష్ , కుమారస్వామి ,షంషేర్, కరెంట్ శ్రీను , డీ సుబ్బు , సుభాని, తేజ తదితరులు పాల్గొన్నారు.

## రామ్మోహననాయుడికి ప్రమోషన్...

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు పార్టీలోనూ ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు తెలిసింది. నిజానికి మహానాడులో నారా లోకేశ్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అనుకున్నారు. కానీ మహానాడులో అది జరగలేదు. లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తుంది. సీనియర్ నేతల నుంచి జూనియర్ నేతల వరకూ నారా లోకేశ్ కు కీలకమైన పదవి అప్పగించాలని డిమాండ్ వినిపించినా చంద్రబాబు నాయుడు మాత్రం ఆ ప్రతిపాదనను తాత్కాలికంగా పక్కన పెట్టారు. అయితే కేవలం మహానాడులో నారా లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గి ఉండవచ్చన్న భావన అందరిలోనూ వ్యక్తమవుతుంది. నారా లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం చిటికెలో పని. ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఎందుకంటే ఇప్పటికే నారా లోకేశ్ పార్టీలో కీలక నేతగా ఎస్టాబ్లిష్ అయ్యారు. నారా లోకేశ్ కు పదవి ఇవ్వడంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. టీడీపీలో వారసత్వ రాజకీయాలు మాత్రమే కాకుండా యువగళం పాదయాత్రతో పార్టీని మరోసారి అధికారంలోకి తేవడంలోనూ లోకేశ్ పాత్రను కాదనలేం. అయితే ఇదే సమయంలో లోకేశ్ ఒక్కరికే పదోన్నతి కల్పిస్తే బాగుండదని భావించి చంద్రబాబు వెనక్కు తగ్గినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. ఈ మేరకు ముందుగా లోకేశ్ టీంను రెడీ చేసి తర్వాత ఆయనను వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లుంది. ముఖ్యంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు ముందుగా పదోన్నతి కల్పించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ఆయనకు పార్టీలో కీలకమైన బాధ్యతలను అప్పగించి తర్వాత లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పొలిటి బ్యూరోలో కూడా సమూలమైన మార్పులు చేపట్టడంలో భాగంగా రామ్మోహన్ నాయుడును పొలిట్ బ్యూరోలోకి తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. అందుకే లోకేశ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చే దాని కంటే ముందు రామ్మోహన్ నాయుడుకు ప్రమోషన్ కల్పించాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలిసింది. పొలిట్ బ్యూరోలోకి తీసుకోవడమే కాకుండా పార్టీలో కూడా కీలకమైన పదవి ఇస్తారంటున్నారు. ఆయనకు పదవి ఇస్తే ఇన్ని సమస్యలా? మహానాడు ఏర్పాట్లను... మహానాడు మూడు రోజుల ఏర్పాట్లను కూడా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు దగ్గరుండి పర్యవేక్షించడం, ఆయనకే ఈ బాధ్యతలను అప్పగించడం, మహానాడు సూపర్ సక్సెస్ కావడంతో ఇక నాయుడుగారి అబ్బాయికి పదోన్నతి గ్యారంటీ అని అంటున్నారు. గత ఎన్నికలకు ముందే రామ్మోహన్ నాయుడును అసెంబ్లీకి పోటీ చేయించాలనుకున్నా, అచ్చెన్నాయుడు రూపంలో కొంత అడ్డంకి ఏర్పడింది. ఈసారి రామ్మోహన్ నాయుడును శాసనసభకు పోటీ చేయించి లోకేశ్ కు చేదోడు వాదోడుగా ఉండేలా చూడాలని కూడా చంద్రబాబు డిసైడ్ అయినట్లు పార్టీలో పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. అందుకు తగినట్లుగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు చంంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా అలాగే కనపడుతుంది.

## నాగబాబుకు అడగడుగునా అడ్డంకులు

**హైదరాబాద్ పెన్ పవర్:**
జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో పవన్ కల్యాణ్ పునరాలోచనలో పడినట్లు కనపిస్తుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని భావిస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. ిప్పుడు నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. అది పార్టీకి కొంత ఇబ్బందిగా మారుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. జనసేన అంటే ఒకే సామాజికవర్గానికి చెందిన పార్టీగా ముద్రపడటం ఇష్టంలేని పవన్ కల్యాణ్ నాగబాబు కు మంత్రి పదవి విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు తెలిసింది. మరొకవైపు కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. చంద్రబాబు కేబినెట్ లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. జూన్ నెలలో ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఒక్క పదవిని ఖాళీగా ఉంచారు. వంగవీటి రాధాను ఎమ్మెల్సీగా ఎంపిక చేయకపోవడానికి కూడా అదే కారణమని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటే ఇంకా ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలిసింది. పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు ముందు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని అనుకున్నప్పటికీ ఇలాంటి డిస్కషన్స్ వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని, జనసేనను ఒక సామాజికవర్గానికి కట్టే ప్రయత్నం తామే చేసుకున్నట్లవుతుందని పవన్ కూడా నిర్ణయానికి వచ్చినట్లు కనపడుతుంది. అందుకే ఎమ్మెల్సీతో సరిపెడుతున్నారు. ముందుగా నాగబాబును రాజ్యసభకు పంపాలని అనుకున్నా, జనసేన తరుపున లింగమనేనిని పంపాలని నిర్ణయించడంతో నాగబాబును ఎమ్మెల్సీగా ఎంపిక చేశారంటున్నారు. చంద్రబాబు స్ట్రాటజీ ఇది ముందుకు వెళ్లడంపై... ఇప్పటివరకూ అందుతున్న సమాచారాన్ని బట్టి మంత్రి వర్గ విస్తరణ జూన్ 12వ తేదీ న గాని, తర్వాత గాని ఉండకపోవచ్చని టాక్ బాగా వినపడుతుంది. విస్తరణ నాగబాబు కోసమే పెట్టారన్న అభిప్రాయం కూడా ప్రజల్లో కలుగుతుందని, నాగబాబును తాము మంత్రిపదవిలోకి తీసుకుంటే బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గాల్లో కూడా ఆలోచన బయలుదేరి పార్టీని దూరం పెట్టే అవకాశముందని భావించి పవన్ కల్యాణ్ ఆలోచనలో పడినట్లు చెబుతున్నారు. అయితే పవన్ కల్యాణ్ ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే వెనక్కు తగ్గరు. మరి నాగబాబు విషయంలో ఇన్నిసమస్యలు వచ్చి పడతాయని తెలిసినా పవన్ ముందుకు వెళతారా? లేదా? అన్నది మరో పది రోజుల్లో తెలియనుంది.

## రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వాడిశలేరు గ్రామం హైవే లో జరిగిన రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. తూర్పు గోదావరి జిల్లా కవల గొయ్యి గ్రామానికి చెందిన రెండు కుటుంబ లు సోమవారం కాకినాడ బీచ్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయం లో వాడిశలేరు హైవేరోడ్డు లో ఆగి ఉన్న లారీ ని డీకొట్టడం తో ప్రమాదం జరిగింది. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక ఐదేళ్ల చిన్నారి వుంది. గాయాపడిని ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు. మృతులు రేలంగి శివన్నారాయణ, రేలంగి దేవి లలిత, రేలంగి వర్షిత, తీగిరెడ్డి శివ తీగ రెడ్డి సాన్వి .

## పరవాడలో లారీ బీభత్సం

**హైదరాబాద్ పెన్ పవర్:** పరవాడ మండల పరిథిలో లారీ బీభత్సం సృష్టించింది. గాజువాక అనకాపల్లి రహ దారిపై లంకెలపాలెం సిగ్నల్స్ వద్ద అదుపు తప్పిన ఏపీ 39 యూసి 4551 బొగ్గు లారీ ఒక్క సారిగా సిగ్నల్స్ పైకి దూసుకు వచ్చింది ఈ ప్రమాదంలో ఓ ఆటో,కారు పూర్తిగా ధ్వంసం కాగా ఇద్దరు గాయపడ్డారు ప్రమాదంలో మరో కారు ధ్వంసమైంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనస్థలానికి చేరుకున్నారు లారీ డ్రైవర్ పరారయ్యాడు,డ్రైవర్ తో పాటు మరో ఇద్దరు లారీలో వున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు ప్రమాదానికి గల కారణాలను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు వాహన దారుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు ఇతర వాహనాలకు ఇబ్బంది కలగకుండా రాక పోకలను పునరుద్ధరించారు.

# జగన్ లో ఎంత మార్పో...

**హైదరాబాద్ పెన్ పవర్:**
వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు. ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది..అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%ంా% లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్



నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.ఇటీవల పోలీసు దాడిలో గాయపడిన జాన్ విక్టర్ కుటుంబీకులను పరామర్శించారు. వారికి తాము అండగా నిలుస్తామన్న భరోసా ఇచ్చారు. ఇక జూన్ 3వ తేదీన పోలీసు వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడిన కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు. రెంటపాళ్ల ఉప సర్పంచ్ పోలీసు వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వనున్నారు. అలాగే గ్రామంలో నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ చర్యల ద్వారా తాను కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానన్న సంకేతాలను క్యాడర్ లోకి బలంగా పంపనున్నారు.

## 3,673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణం

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పరిపాలనా భవనాల నిర్మాణానికి మార్గం సుగమమైంది. రూ. 3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి సంబంధించి ఎల్-1 టెండర్లను ఖరారు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 48వ సీఆర్‌డీఏ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. జీఏడీ టవర్: రూ. 882 కోట్లతో నిర్మించే ఈ టవర్‌ను ఎన్.సి.సి. దక్కించుకుంది.
హెచ్.ఓ.డి. టవర్-1 %డ% 2: రూ. 1,487 కోట్లతో నిర్మించే ఈ టవర్ల బాధ్యతను షాపూర్జీ అండ్ పల్లంజీ సంస్థకు అప్పగించారు.
హెచ్.ఓ.డి. టవర్-3 %డ% 4: రూ. 1,304 కోట్లతో నిర్మించే ఈ టవర్ల నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీ చేపడుతుంది.
ఈ కంపెనీలు త్వరలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తాయని మంత్రి నారాయణ చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం, పరిపాలన అంతా ఒకే చోట జరిగేలా ఈ ఐదు టవర్లను నిర్మిస్తున్నారు. 2014-19 మధ్య రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల పనులు కొనసాగుతాయి.
రెండో దశ ల్యాండ్ పూలింగ్: 40 వేల ఎకరాలకు సన్నాహాలు అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దాదాపు 40,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**భూమి అవసరం దేనికి?**
హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం తరహాలో అమరావతిలో 5,000 ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం.

**2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీస్.**
మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా నగరం.
మొత్తంగా, ఈ ప్రాజెక్టులకు సుమారు 10,000 ఎకరాల భూమి అవసరమని మంత్రి తెలిపారు. భూసేకరణ లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా భూమి సేకరించాలా అనే దానిపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గు చూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36,000 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు ముందుకు వచ్చారని మంత్రి వెల్లడించారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టం ప్రకారం 217 చ.కి.మీ.కే అనుమతి ఉంది. ఈ పరిధిని మరింత పెంచేందుకు అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది విద్య, ఆరోగ్య సంస్థల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తి చేసి అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## నకిలీ విత్తనాలు ముంచేస్తున్నాయి...

**హైదరాబాద్ పెన్ పవర్:**
నకిలీ విత్తనాల వల్ల పంటలు సరిగా పండవు. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. కల్తీ, నకిలీ విత్తనాలు అరికట్టడానికి సమగ్ర కార్యాచరణ అవసరం.నకిలీ విత్తనాల వల్ల పంట తెగుళ్లకు గురవుతుంది. దిగుబడి తగ్గుతుందితెలంగాణతో సహా అనేక రాష్ట్రాలు, కల్తీ విత్తనాల బెడదను ఎదుర్కొంటున్నాయి. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీయడం కాదు. అంతకుమించి రైతుల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తూ, వారి ఆశలను చెదరగొడుతోంది. రుతుపవనాలు ఆశలు చిగురింపజేసే వేళ, నకిలీ విత్తనాల వ్యాప్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీరని నష్టాన్ని కలిగిస్తోంది.నకిలీ విత్తనాల సమస్య లోతుగా పాతుకుపోయింది. రైతులు, మెరుగైన దిగుబడుల ఆకాంక్షతో, లేదా తక్కువ ధరలకు ఆశపడి, మోసపూరిత వ్యాపారుల వలలో పడుతున్నారు. ఈ విత్తనాలు నాణ్యతలేనివి కావడంతో, పంటలు సరిగా పండవు. దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. తెగుళ్లు, వ్యాధులు ప్రబలడానికి దోహదపడుతుంది. ఫలితంగా, రైతులు తమ పెట్టుబడులు, అప్పుల భారాన్ని మోస్తూ, తీవ్ర నష్టాలకు గురవుతున్నారు.ఈ సమస్యను అరికట్టేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. ఉదాహరణకు, తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం మోపాలని, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించడం, సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రాల స్థాయిలో మరింత సమగ్రమైన, నిరంతర, బహుముఖ న్యాయపరమైన కార్యాచరణ అవసరంరాష్ట్రాలు తమ సొంత విత్తన చట్టాలను రూపొందించాలని ఆకాంక్షిస్తున్నప్పటికీ, ప్రస్తుత కేంద్ర విత్తన చట్టం 1966 పరిమితులు గణనీయమైన సవాళ్లను సృష్టిస్తున్నాయి. ఈ కేంద్ర చట్టం కింద నేరాలకు విధించే శిక్షలు చాలా తక్కువగా (మొదటి నేరానికి ?500 జరిమానా) ఉండటం, అక్రమ వ్యాపారులకు స్వేచ్ఛనిస్తోంది. రాష్ట్రాలు తమ సొంత చట్టాలను తీసుకురావడాన్ని కేంద్రం నిలిపివేయమని సూచించడం కేంద్ర చట్టానికి సవరణలు పెండింగ్‌లో ఉన్నందున, ఒక నియంత్రణపరమైన గందరగోళాన్ని సృష్టిస్తుంది.తెలంగాణ 2017లో తన సొంత చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నించింది, అది కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. ఈ అధికార పరిధికి సంబంధించిన గందరగోళం రాష్ట్రాలు తమకు తగిన కఠినమైన శిక్షలను విధించకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించడానికి అనుకూలమైన నిబంధనలను అమలు చేయకుండా నిరోధిస్తుంది. అందువల్ల, మరింత కఠినమైన కేంద్ర చట్టం లేదా రాష్ట్రాలకు తమ సొంత కఠినమైన నిబంధనలను, రైతుల కోసం త్వరితగతిన న్యాయ సహాయాన్ని అందించడానికి అధికారం ఇవ్వడం అత్యవసరం.ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమష్టి సహకార ప్రయత్నం అవసరం, ప్రతి శాఖకు నిర్దిష్ట కీలక బాధ్యతలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ ఈ పోరాటంలో అగ్రస్థానంలో నిలుస్తుంది. మార్కెట్‌లో విక్రయించే అన్ని విత్తనాలకు కఠినమైన పరీక్షలు ధృవీకరణ ప్రక్రియలను అమలు చేయాలి. తెలంగాణ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థల నాణ్యత నియంత్రణ విభాగాలు ప్రయోగశాలల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచాలి. లైసెన్స్ పొందిన డీలర్లు మాత్రమే విత్తనాలను విక్రయించేలా చూసుకోవాలి. వారి స్టాక్‌లను ప్రామాణికత నాణ్యత కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, నిజమైన విత్తనాలను గుర్తించడం, గుర్తింపు పొందిన డీలర్ల నుండి కొనుగోలు చేయడం, బిల్లులు అడగడం విత్తన ప్యాకెట్లను సాక్ష్యంగా ఉంచుకోవడం గురించి రైతులకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన నిరంతర కార్యక్రమాలను నిర్వహించాలి. వ్యవసాయ పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను నియమించి, విత్తన రిటైల్ అవుట్‌లెట్లు వ్యక్తిగత విక్రేతలను పర్యవేక్షించాలి, ఉల్లంఘనలపై తక్షణమే చర్య తీసుకోవాలి. తయారీదారుల నుండి రైతుల వరకు విత్తనాల మూలాన్ని కదలికను ట్రాక్ చేయడానికి వ్యవస్థలను అమలు చేయాలి, ఉదాహరణకు బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.రెవెన్యూ శాఖ విత్తన నాణ్యతలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల ద్వారా కీలకమైన సహాయక పాత్ర పోషిస్తుంది. జిల్లా కలెక్టర్లు, పరిపాలనా అధిపతులుగా, వ్యవసాయ పోలీసు శాఖల మధ్య ప్రయత్నాలను సమన్వయం చేయడంలో, సంయుక్త టాస్క్‌ఫోర్స్‌లు సమర్థవంతంగా పనిచేసేలా చూడటంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలను కార్యరూపం దాల్చడంలో కీలక పాత్ర పోషిస్తారు.
ఖచ్చితమైన భూ రికార్డులు రైతు డేటాబేస్‌లను నిర్వహించడం వల్ల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకోవచ్చు. నేరస్థులపై %ూణ% చట్టం వంటి చట్టాలను అమలు చేయడంలో, చట్ట అమలు సంస్థలతో సమన్వయం చేసుకోవడం ద్వారా న్యాయ ప్రక్రియను సులభతరం చేయాలి.పోలీసు శాఖ అక్రమ వ్యాపారంపై చర్యలు అమలు చేసే విభాగం. నకిలీ విత్తనాలు రాష్ట్ర సరిహద్దుల గుండా అక్రమంగా రవాణా అవుతున్నట్లు నివేదికలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రల నుండి ఇలాంటి ప్రవాహాన్ని నిరోధించడానికి రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచాలి. అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను ఛేదించడానికి ఇతర రాష్ట్రాల పోలీసు విభాగాలతో సమన్వయం అవసరం. కేసులు త్వరగా నమోదు అయ్యేలా చూసుకోవాలి దర్యాప్తులు సమగ్రంగా జరిగి, నేరాలకు శిక్షలు పడేలా చూడాలి.
నకిలీ విత్తనాలను ఎలా అరికట్టాలి
జైలు శిక్ష గణనీయమైన జరిమానాలతో సహా కఠినమైన శిక్షలను విధించడానికి కేంద్ర విత్తన చట్టానికి తక్షణ సవరణల కోసం రాష్ట్రాలు ఒత్తిడి చేయాలి, లేదా రాష్ట్రాలకు సమర్థవంతంగా చట్టాలు చేయడానికి మరింత స్వయంప్రతిపత్తి కల్పించాలి. వ్యవస్థాపరమైన చట్టపరమైన సంస్కరణలు అత్యవసరం. విత్తన ధృవీకరణను తప్పనిసరి పారదర్శక ప్రక్రియగా మార్చాలి. స్పష్టమైన లేబుల్స్, %ు=% కోడ్‌లు ఉండాలి. వీటి ద్వారా ధృవీకరణ వివరాలు, విత్తన మూలం, నాణ్యత హామీని తనిఖీ చేయడానికి వీలు కల్పించాలి.తయారీదారుల నుండి రైతుల వరకు విత్తన విక్రయాలను ట్రాక్ చేయడానికి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను అమలు చేయాలి. ఇది అన్ని విత్తన లావాదేవీలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని కలిగి ఉండాలి. ప్రతి విత్తన ప్యాకెట్‌పై ప్రత్యేక %ు=% కోడ్ ఉండాలి, దీనిని స్కాన్ చేయడం ద్వారా రైతులు విత్తనం యొక్క పూర్తి సమాచారం (తయారీదారు, బ్యాచ్ నంబర్, ధృవీకరణ, గడువు తేదీ) పొందగలిగేలా చేయాలి. స్థానిక భాషలో, మీడియా, రైతు ఉత్పత్తి సంస్థలు ఉపయోగించి విస్తృతమైన, ఏడాది పొడవునా అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలి. నిజమైన విత్తనాలను ఎలా గుర్తించాలి, లేబుల్‌లను ఎలా చదవాలి, కొనుగోలు రసీదులు ఖాళీ ప్యాకెట్‌లను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించాలి. %ు=% కోడ్‌లను ఉపయోగించి విత్తనాల ప్రామాణికతను ఎలా తనిఖీ చేయాలో వారికి శిక్షణ ఇవ్వాలి. అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడానికి అంకితమైన హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేయాలి.జిల్లా, మండల స్థాయిలలో వ్యవసాయ, పోలీసు రెవెన్యూ అధికారులతో కూడిన ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను శాశ్వతంగా ఏర్పాటు చేయాలి. వారికి స్పష్టమైన ఆదేశాలు జవాబుదారీతనాన్ని ఇవ్వాలి. సీనియర్ అధికారులచే క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం చాలా ముఖ్యం. గ్రామ స్థాయి కమిటీలు, రైతు సంఘాలను విత్తన నాణ్యతను పర్యవేక్షించడంలో అక్రమాలను నివేదించడంలో భాగస్వామ్యం చేయాలి. రైతులు ప్రభుత్వ ఏజెన్సీల మధ్య నమ్మకాన్ని పెంపొందించాలి. అధిక-నాణ్యత, నాణ్యమైన విత్తనాల నిరంతర లభ్యతను నిర్ధారించడానికి చట్టబద్ధమైన విత్తన కంపెనీలకు ప్రోత్సాహకాలు మద్దతును అందించాలి, తద్వారా చౌకైన, నకిలీ ప్రత్యామ్నాయాలకు డిమాండ్‌ను తగ్గించవచ్చు.నకిలీ కల్తీ విత్తనాలకు వ్యతిరేకంగా పోరాటం రాష్ట్రాల వ్యవసాయ భవిష్యత్తు కోసం చేసే పోరాటం. దీనికి అచంచలమైన నిబద్ధత, అంతర్-విభాగాల సహకారం, రైతుల నుండి చురుకైన భాగస్వామ్యం అవసరం. అప్పుడే రాష్ట్రాలలో నాటిన ప్రతి విత్తనం రైతు ఆశలకు ప్రతీకగా నిలుస్తుంది, మోసానికి తావుండదు.

## ఐపీఎల్ యుద్ధానికి బెట్టింగ్ మానియా..
# వరల్డ్ వైడ్ వేల కోట్ల బిజినెస్




యుద్ధం ఎలా ఉంటుంది.. వార్ ఎలా ఉంటుంది.. ఆ యుద్ధం కూడా 22 మంది.. ఓ గ్రౌండ్?లో దిగి బ్యాట్, బాల్?తో కొట్టుకుంటే ఎలా ఉంటుంది.. గెలుపు నీదా నాదా అన్నట్లు పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. ఇద్దరు సమ ఉజ్జీలు హెూరాహెూరీగా పోరాడుతుంటే ఎలా ఉంటుంది.. వాళ్లకు ఏమోగానీ.. 140 కోట్ల మందికి నరాల తెగుతాయి.. బాల్ బాల్?కు టెన్షన్ పెరుగుతుంది.. అలాంటి హైఓల్టేజ్ మ్యాచే ఐపీఎల్ 2005 ఫైనల్.. మరి ఇలాంటి మ్యాచ్ జరుగుతుంది.. కుర్రోళ్లు ఊరికే ఉంటారా.. ఎవరికి వాళ్లు మ్యాచ్ ప్రిడిక్షన్స్ చెప్పేస్తారు.. బెట్టింగ్స్ కాసేస్తారు.. వస్తే వెయ్యి మామా.. పోతే వందే మామా.. వస్తే లక్ష మామా.. పోతే 10 వేలు మామా అన్నట్లు బెట్టింగ్స్ ఊపు మొదలైపోయింది. గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా 2025, జూన్, 3 రాత్రి 7.30 గంటలకు ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ కోసం పోటీ పడుతున్నాయి. ఆర్సీబీ, పంజాబ్ టీముల మధ్య జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్?పై కోట్లలో బెట్టింగ్స్ జరుగుతున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ఇలా వేల కోట్లు చేతులు మారుతున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం ఎక్కడ చూసిన ఇదే టాపిక్.

సినిమా, పొలిటికల్, స్పోర్ట్స్ అని ఇలా ఏ రంగంలో చూసిన దీనిపైనే చర్చ. ఏ టీమ్ కప్ గెల్చుస్తుంది..? ఏ జట్టు కొత్త ఛాంపియన్?గా అవతరిస్తుంది..? అని డిస్కషన్స్. దీనిపై బెట్టింగ్స్. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో దేశంలోని మెట్రో నగరాలు ఫుల్ రష్?గా మారిపోయాయి. స్టార్ హెూటల్స్, రెస్టారెంట్స్, బార్స్ ముందు హౌస్ ఫుల్ బోర్డ్స్ దర్శనమిస్తున్నాయి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ వేదికగా కోట్ల రూపాయిల బెట్టింగ్ జరుగుతోంది. పందెం రాయుళ్లు జోరు మీద ఉండటంతో పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. మెట్రో నగరాలపై నజర్ పెట్టారు.

ఆన్ లైన్ బెట్టింగ్ యాప్?లపై నిఘా ఉంచారు. మొత్తానికి దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫైనల్ మానియా నడుస్తోంది. వేల కోట్లకు చేరింది ఐపీఎల్ ఫైనల్ మానియా. ఆర్సీబీ ఫైనల్?కు చేరటం.. ఫస్ట్ టైం కప్ కొడుతుందా లేదా అనే దానిపై జోరగా చర్చ నడుస్తోంది. ఇప్పటి వరకు 17 ఐపీఎల్ సీజన్లలో ఒక్క సారి కూడా కప్ కొట్టని కోహ్లీ.. అతడి కల ఈసారైనా నేరవేరుతుందా అని డిస్కషన్. ఈసారి కప్ పటిదార్ సేనదే అంటూ సోషల్ మీడియాలో జోరుగా ట్రోలింగ్ జరుగుతోంది. హాట్ ఫేవరెట్ కావడంతో ఆర్సీబీపై ఆరు కోట్ల బెట్టింగ్ పెట్టినట్లు ఎక్స్?లో హాలీవుడ్ సింగర్ డ్రేక్ రాయల్ ప్రకటన. హాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు ఐపీఎల్ ఫైనల్ మానియా.. బెట్టింగ్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. బెట్టింగ్స్ యాప్స్?లో ఇప్పటికే వందల కోట్లు పెట్టిన సమచారం. ఆర్సీబీ పైనే కాకుండా..

పంజాబ్ పైనా జోరుగా పందెలు కాస్తున్నారు. క్వాలిఫయర్ మ్యాచులో పటిష్టమైన ముంబైని మట్టికరిపించడంతో పంజాబ్ పై భారీగా పెరిగిన అంచనాలు. రెండు జట్లు ఇప్పటి వరకు ఒక్క కప్ కూడా కొట్టకపోవడంతో ఈ మ్యాచ్ పై నరాలు తెగే ఉత్కంఠ. ఎవరు గెలిచినా ఫస్ట్ టైం ఐపీఎల్ విన్నర్ గా అవతరించనున్నారు. 60 శాతం ఆర్సీబీ.. 40 శాతం పంజాబ్ పైనా బెట్టింగ్ రేషియో నడుస్తోన్నట్లు టాక్. ప్రిడిక్షన్స్ మాత్రం 50-50 అంటూ అంచనా.

# బెంగళూరు సమష్టి పోరు.. పంజాబ్ టార్గెట్ 191



అహ్మదాబాద్: ఐపీఎల్-18 ఫైనల్(%ఖ్రూా ఖీఱఅఖ్రీ%) పోరులో ఆర్సీబీ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు... నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ (43బీ 35 బంతుల్లో 3ఐ4) పరుగులు చేయగా.. ఫిల్ సాల్ట్ (16బీ 9 బంతుల్లో 2ఐ4, 1ఐ6) మయాంక్ అగర్వాల్ (24బీ 18 బంతుల్లో 2ఐ4,1ఐ6), రజత్ పాటిదార్ (26బీ 16 బంతుల్లో 1ఐ4, 2ఐ6), లివింగ్‌స్టన్ (25బీ 15 బంతుల్లో 2ఐ6), రొమారియో షెఫర్డ్ (17బీ9 బంతుల్లో 1ఐ4బీ 1ఐ6) కీలక ఇన్నింగ్స్ ఆడారు. జితేశ్ శర్మ (24బీ 10 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరుపులు ఆకట్టుకున్నాయి. పంజాబ్ బౌలరల్లో జెమీసన్, అర్ష్‌దీప్ సింగ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా అజ్మతుల్లా, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ తలో వికెట్ తీశారు. ఆదిలోనే షాక్‌దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆర్సీబీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. రెండో ఓవర్లోనే ఫిల్ సాల్ట్ పెవిలియన్‌కు చేరాడు. జెమీసన్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి.. శ్రేయస్ అయ్యర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి డౌన్‌లో వచ్చిన మయాంక్ అగర్వాల్ కూడా నిరాశ పరిచాడు. జట్టు స్కోరు 56 పరుగుల వద్ద చాహల్ బౌలింగ్‌లో అర్ష్‌దీప్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో రజత్ పాటిదార్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశాడు. అయితే, ఈ జోడీని జెమీసన్ విడగొట్టాడు. 11వ ఓవర్లో రజత్ పాటిదార్ ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు చేరాడు. క్రీజులో కోహ్లీ ఉండటంతో ఆర్సీబీ అభిమానులంతా భారీ స్కోరునే ఊహించారు. వీరి ఆశల్ని వమ్ము చేస్తూ.. అజ్మతుల్లా బౌలింగ్‌లో కోహ్లీ రిటర్న్‌క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికి ఆర్సీబీ స్కోరు 131. ఆ దశలో క్రీజులోకి వచ్చిన లివింగ్‌స్టన్ రెండు సిక్సర్లతో అభిమానుల్లో జోష్ నింపాడు. కానీ, అది ఎంతోసేపు నిలవలేదు. జెమీసన్ బౌలింగ్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. జితేశ్ శర్మ దూకుడు ప్రదర్శించినప్పటికీ.. విజయ్‌కుమార్ అతడిని పెవిలియన్‌కు చేర్చాడు. చివర్లో షెఫర్డ్ రాణించడంతో ఆర్సీబీ మంచి స్కోరే చేసింది.

# వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా



త్రిష కృష్ణన్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అందంగా కనిపిస్తో



చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది. తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది. అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.



చాందిని తమిళరసన్ కొత్త ఫోటోలలో అందంగా కనిపిస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com